



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 278, పేజీలు - 08
ఆదివారం, ఫిబ్రవరి 23, 2025 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## విరిగిన సీటులోనే గంటన్నర ప్రయాణం
### - ఎయిర్ ఇండియాపై కేంద్ర మంత్రి ఫైర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు విమాన ప్రయాణంలో చేదు అనుభవం ఎదురైంది. ఎయిరిండియా విమానంలో ఆయన విరిగిన సీటులో కూర్చుని గంటన్నర పాటు ప్రయాణించాల్సి వచ్చింది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కొన్ని రోజుల కిందట భోపాల్ నుంచి ఢిల్లీ ప్రయాణించారు. ఎయిరిండియా విమానం ఎక్కిన ఆయన తాను బుక్ చేసుకున్న సీటు విరిగిపోయి ఉండడాన్ని గుర్తించారు. దాంతో ఆయన విమానసిబ్బందిని పిలిచి, సీటు విరిగిపోయిన విషయం వారికి తెలియజేశారు. విమానంలో ఇదొక్కటే కాదు మరి కొన్ని సీట్లు

2లో..

# త్రికరణ శుద్ధిగా లెక్కతేల్చాం

- బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తి
- రాహుల్ గాంధీ ఆశయం మేరకే బీసీ కులగణన
- కులగణన చారిత్రాత్మకమైన నిర్ణయమన్న ముఖ్యమంత్రి
- కులగణన విషయంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీసీలు తనకు రక్షణగా రావాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. ముందుకు తీసుకెళ్లాల్సింది మీరేనని లేకుంటే బీసీ రిజర్వేషన్ రాదన్నారు. పకడ్బందీగా కుల గణన నిర్వహించాం సర్వే పూర్తయ్యాక ఇంటి యజమాని సంతకం తీసుకున్నాం, కుల గణనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రజాభవన్‌లో బీసీ నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.

### పకడ్బందీగా కులగణన

రాష్ట్రంలో దాదాపు 25 రోజులు పాటు రాహుల్‌గాంధీ తెలంగాణలో పాదయాత్ర చేశారని ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చారని రేవంత్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాత ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అధికారిక కార్యాచరణకు అధికార బృందాన్ని వేశామన్నారు. కులగణనలో మూడు రోజులు ఇండ్ల వివరాలు సేకరించామని ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించామన్నారు.

2లో..

## మిర్చి రైతుల సమస్యపై ఉన్నతస్థాయి సమీక్ష
### - సరైన ధర దక్కేందుకు మార్గాలను అన్వేషించాలని ఆదేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో మిర్చి రైతుల సమస్యలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించారు. మిర్చి ధరలపై రైతులు, ఎగుమతిదారులతో సీఎం చర్చించారు. చైనా, థాయిలాండ్, మలేసియా తదితర దేశాలకు మిర్చి ఎగుమతులు పెరుగుతున్న నేపథ్యంలో మిర్చి పంటకు సరైన ధర దక్కేందుకు ఉన్న మార్గాలను అన్వేషించాలని సీఎం ఆదేశించారు. గుంటూరు మార్కెట్ యార్డ్‌లో మిర్చి నిల్వలకు సంబంధించిన వివరాలు కూడా తెలుసుకున్నారు. సమావేశానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, మార్కెటింగ్ శాఖ అధికారులు హాజరయ్యారు. ధరలు పడిపోయి ఇబ్బందులు పడుతున్న ఆంధ్రప్రదేశ్ మిర్చి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజ్ఞప్తులకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది.

2లో..

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రివ్యూ

- కీలక ఆదేశాలు జారీ చేసిన సీఎం
- ఘటనపై రేవంత్ కు ప్రధాని మోదీ ఫోన్
- సాయానికి సిద్ధమని హామీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఘటన స్థలాన్ని సందర్శించి వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో

2లో..

# అనర్హతా వేటు తప్పించుకునేందుకు మాస్టర్ ప్లాన్

### - ఒక్క రోజు అసెంబ్లీకి జగన్.?

అమరావతి (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్‌సీపీ శాసనసభాపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క రోజు అసెంబ్లీకి హాజరవ్వాలన్న ఆలోచన చేస్తున్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సమావేశానికి జగన్ తో పాటు ఎమ్మెల్యేలు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. జగన్ ఈ నిర్ణయం తీసుకోవడానికి అధికార పార్టీకి గట్టి షాక్ ఇవ్వాలన్న ఆలోచనే కారణం అంటున్నారు.

**- జగన్ పై అనర్హతా వేటు వేస్తామంటున్న స్పీకర్, డిప్యూటీ స్పీకర్**



అసెంబ్లీకి హాజరు కాని జగన్మోహన్ రెడ్డిపై అనర్హతా వేటు వేసేందుకు స్పీకర్, డిప్యూటీ స్పీకర్ రెడీగా ఉన్నారు. అయ్యన్నపాత్రుడు, రఘురామకృష్ణరాజు పదేపదే జగన్ అనర్హత గురించి మాట్లాడుతున్నారు. అయితే వారికి బుద్ధి పుట్టింది

2లో..

# మీరిద్దరే కేఆర్ బ్రదర్స్

- సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా
- కేంద్రమంత్రి బండి సంచల కామెంట్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సేనంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. కాంగ్రెస్‌పై పోరాడుతున్న చరిత్ర బీజేపీ పార్టీదేనని కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. పనీపాట లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి లోపాయికారీగా సపోర్ట్ చేస్తున్నది బీఆర్ఎస్ పార్టీనేనని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా అందుకే అరెస్టు చేయటం లేదన్నారు. 'నిజమైన కేఆర్ బ్రదర్స్ (కేటీఆర్, రేవంత్ రెడ్డి) మీరే. నీ దొంగ నాటకాలు బంద్ చేయ్. ఇంకా నీ అహంకారం పోలే.

2లో..

## కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే ఉద్యోగం పోతుందని రేవంత్ భయం

### - కృష్ణా జలాల విషయంలో ఉత్తరం రాసి చేతులు దులుపుకున్నారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తే తన ఉద్యోగం పోతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కేవలం ఉత్తరం రాసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగడతామని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ నల్గొండలో ధర్నా చేసిన తర్వాతనే అసెంబ్లీలో ఈ అంశంపై తీర్మానం చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణలో 'ఆర్' ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారని, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కి చేతనైతే 'ఆర్' ట్యాక్స్‌పై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినా చర్యలు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. ఆయన బీజేపీలో చేరతారని లోపాయికారి ఒప్పందం ఏమైనా ఉందా? అని నిలదీశారు.

2లో..

## హ్యాండ్ ఇస్తానని, షేక్ హ్యాండ్ ఇచ్చారు
### - సీఎం రేవంత్‌తో కోనేరు కోనప్ప భేటీ



2లో..

## కట్నం డిమాండ్ క్రూరత్వం కాదు
### - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



2లో..

## కుంభమేళాలో 60 కోట్ల మంది భక్తుల పవిత్రస్నానాలు
### - యోగి సర్కార్ అధికారిక ప్రకటన



2లో..

## టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం

### - సహాయక చర్యలపై నేడు స్పష్టత వస్తుందన్న ఉత్తమ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ శ్రీశైలం ఎడమవైపు సొరంగం వద్ద 14వ కిలోమీటర్ నుంచి 3 మీటర్ల మేర పైకప్పు కూలిపోయింది. కొందరు టన్నెల్ లో చిక్కుకుపోయారని సమాచారం. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టారు. నేటి ఉదయం 8.30 గంటలకు ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత ఫిబ్రవరి 18న

2లో..

## మార్చి 1 నుంచి నిప్పుల కుంపటే

### - జాగ్రత్తగా ఉండండి, హెచ్చరికలు జారీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు. ఈ ఏడాది చాలా త్వరగా ఎండా కాలం సీజన్ మొదలైంది. జనవరి చివరి వారం నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇక ఫిబ్రవరి నుంచి పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయటపెట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో హైదరాబాద్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లోని రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం పూట ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత

2లో..

## గ్రూప్-2 పరీక్షా యధాతదం

### - పరీక్షలు వాయిదా వేయలేమన్న ఏపీపీఎస్సీ




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షలపై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. శనివారం ఉదయం నుంచి గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షల నిర్వహణ వ్యవహారం అనేక మలుపులు తిరిగింది. ఆదివారం పరీక్షలు జరగాల్సిన సమయంలో శనివారం నాటి పరిణామాలు అభ్యర్థుల్లో గందరగోళానికి దారితీశాయి. అయితే శనివారం రాత్రికి గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలపై ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్లారిటీ ఇచ్చింది. గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయలేమని ఏపీపీఎస్సీ తేల్చి చెప్పింది. ఆదివారం పరీక్షలు యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేసింది. దీంతో పరీక్షల నిర్వహణపై ఓ స్పష్టత వచ్చింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆదివారం గ్రూప్ - 2 మెయిన్స్ పరీక్షలు జరగాల్సి ఉంది. అయితే శుక్రవారం నుంచే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా అంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. దీంతో ఈ ప్రచారంపై ఏపీపీఎస్సీ శనివారం ఉదయం స్పందించింది. గ్రూప్- 2 మెయిన్స్ పరీక్షలు వాయిదా అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

2లో..

# విరిగిన సీటులోనే గంటన్నర ప్రయాణం

కూడా విరిగిపోయి ఉన్నాయన్న సమాధానం వారి నుంచి వినిపించింది. ఈ విషయం మేనేజ్ మెంట్ కు కూడా తెలుసని, విరిగిన సీటును ఎవరికీ కేటాయించవద్దని ఆదేశాలు కూడా ఉన్నాయని వారు కేంద్రమంత్రికి తెలిపారు. కాగా, ఆ విమానంలో తాను పడుతున్న ఇబ్బందిని గమనించి ఇతర ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోవాలని ఆఫర్ చేశారని, అయితే వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకన్న ఉద్దేశంతో విరిగిన సీటులోనే కూర్చుని ఢిల్లీ వచ్చానని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. ఎయిరిండియా సంస్థను టాటా గ్రూప్ హస్తగతం చేసుకున్నాక, ఆ విమానయాన సంస్థ పరిస్థితులు బాగుపడతాయని భావించానని, కానీ, అది తన భ్రమ అని ఇప్పుడు అర్థమైందని వ్యాఖ్యానించారు. ఓ టికెట్ కు పూర్తి ఛార్జీ వసూలు చేసినప్పుడు, ఇలాంటి విరిగిపోయిన సీట్లు కేటాయించడం మోసపూరితం కాదా అని శివరాజ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. కేంద్రమంత్రి ట్వీట్ పై ఎయిరిండియా స్పందించింది. ఆయనకు క్షమాపణలు తెలియజేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని వెల్లడించింది.

# మిర్చి రైతుల సమస్యపై ఉన్నతస్థాయి సమీక్ష

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ఆ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది నిన్న ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి చర్చించారు. ఇందులో ప్రధానంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద కొనుగోలు చేసి మార్కెట్ ధర– సాగు ఖర్చుకు మధ్య ఉన్న తేడాను కేంద్రం చెల్లించడం, ఎంఐఎస్ కింద సేకరించే సరకు గరిష్ఠ పరిమితిని 25% నుంచి 75% వరకు పెంచడం, మిర్చి సాగు వ్యయాన్ని ఐకార్ నిర్ణయించిన ధర ప్రకారం కాకుండా ఏపీ ప్రభుత్వం ఖరారు చేసిన రూ.11,600ని పరిగణనలోకి తీసుకోవడం, ఎగుమతులకు ఉన్న అడ్డంకులను తొలగించడంపైనే చర్చించారు. ఇందులో తొలి మూడు డిమాండ్లకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రివ్యూ

మరింత వేగం పెంచాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. గాయపడ్డ వారి పరిస్థితిని ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించాలని చెప్పారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ప్రమాద స్థలికి చేరుకున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎంకు వివరించారు. సహాయక చర్యల విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేశారు.

**- సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ ఫోన్**

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి ఆరా తీశారు. ముఖ్యమంత్రి రేవంత్ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రధానమంత్రి మోదీకి తెలియజేశారు. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధానికి వివరించారు.

మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని ప్రధానమంత్రికి చెప్పారు. సహాయక చర్యల కోసం వెంటనే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపిస్తామని మోదీ ముఖ్యమంత్రికి తెలిపారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి మోదీ హామీ ఇచ్చారు. కాగా, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ వెంటనే మంత్రులను, అధికారులను అప్రమత్తం చేశారు. ఉదయం నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావుతో పాటు డీఐజీ, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులను హుటాహుటిన ప్రమాదస్థలికి పంపించారు.

# అనర్హతా వేటు తప్పించుకునేందుకు మాస్టర్ ప్లాన్

చేసుకోనివ్వండి ని అని జగన్ మోహన్ రెడ్డి కూడా ఇటీవల ప్రెస్మీట్ లో స్పందించారు. అయితే అధికార పార్టీకి అవకాశం ఇవ్వకూడదని జగన్ అనుకుంటున్నారు. అందుకే ఒక్క రోజు అసెంబ్లీకి హాజరయ్యే ఆలోచన చేస్తున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. కంటిన్యూస్ గా మూడు సెషన్లు లేదా అరవై రోజులు సభకు హాజరు కాకపోతే అనర్హతా వేటు పడుతుంది. వచ్చే సమావేశాలకు హాజరు కాకపోతే జగన్ కు ఆ అర్హత వస్తుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అలాంటి అవకాశం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా మిగతా పని పూర్తి చేస్తారు.

**- అధికార పార్టీకి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఒక్క రోజు హాజరయ్యేలా ప్లాన్**

అసెంబ్లీకి హాజరు కాకపోయినా లీవ్ లెటర్ పంపినా అనర్హతా వేటు నుంచి తప్పించుకోవచ్చు. అయితే స్పీకర్ ఆ లీవ్ సమంజసమా కాదా అన్నదానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇదంతా ఎందుకు అనుకుంటున్నారేమో కానీ ఒక్క రోజు అసెంబ్లీకి పోతే అసలు సమస్య ఉండదు కదా అన్న ఆలోచన చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగానికి హాజరయ్యేందుకు జగన్ తోపాటు ఎమ్మెల్యేలు నిర్ణయించుకున్నట్లుగా చెబుతున్నారు. అలా ఒక్క రోజు హాజరైతే ఆ తర్వాత అరవై రోజుల పాటు అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరం ఉండదని అనుకుంటున్నారు.

**- మిగిలిన ఎమ్మెల్యేల గురించి ఆలోచనతోనే ఈ నిర్ణయం.?**

పులివెందులలో ఉపఎన్నికల వస్తే ప్రజలు తమ సత్తా ఏంటో కూటమికి చూపిస్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే జగన్ తోపాటు మిగిలిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు పడితే.. ప్రభుత్వ పవర్ తో ఆయా సీట్లలో గెలిచే ప్రయత్నం చేస్తుందని అది వైసీపీకి మరింత సమస్యగా మారుతుందని అనుకుంటున్నారు. అందుకే అనర్హతా వేటు విషయంలో జగన్ కు ఎలాంటి భయం లేకపోయినా మిగిలిన ఎమ్మెల్యేల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని వైసీపీవర్గాలు చెబుతున్నాయి.

# కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే ఉద్యోగం పోతుందని రేవంత్ భయం

అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి బావమరిది అక్రమాలకు పాల్పడ్డాడని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు చేసిందని, అయినప్పటికీ చర్యలు లేవని విమర్శించారు. సుంకిశాల ప్రమాదంలో కూడా రేవంత్ రెడ్డి ఎవరిని కాపాడుతున్నారో తెలుసని కేటీఆర్ అన్నారు.

# మీరిద్దరే కేఆర్ బ్రదర్స్

పర్సనల్‌గా పోవద్దని నేను ఆగుతున్నా. సవాల్ చేస్తే అవన్నీ బయటపెడతా. నాపై లీగల్ నోటీసు ఇచ్చి పారిపోయిన పరికిపందవు నువ్వు. నేను సామాన్య కార్యకర్తను. కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన సామాన్య కార్యకర్తను.
నువ్వు అవినీతి పరుడివే. రేవంత్ రెడ్డి అవినీతి పరుడే. కాంగ్రెస్‌పై కొట్లాడేది బీజేపీయే. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారు. మీరు చేసిన అవినీతికి అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడు. కాంగ్రెస్ పార్టీకి మీ పార్టీ ఏటీఎంలా మారింది. నువ్వు ఇంకోసారి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. పైసలిచ్చి బీరు, బిర్యానీలతో సభలు పెట్టి పార్టీ నడిపే చరిత్ర బీజేపీది కాదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నాం.
డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నా. మా పార్టీ అధ్యక్షులు ఎవరి పేరును ప్రతిపాదిస్తే వారు సీఎంతో చర్చకు సిద్ధం. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపై 10 ఏళ్ల కేసీఆర్ పాలనపై, మోదీ పాలనపై ఎవరేం చేశారో.? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నాం. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధం. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలి.' అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# టన్నెల్ లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం

టన్నెల్ తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి. త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పనులు తిరిగి ప్రారంభించింది. ఎస్ఎల్‌బీసీ ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల కిందట మళ్లీ పనులు మొదలయ్యాయి. శనివారం ఉదయం పనులు కొనసాగుతుండగా దోమలపెంట సమీపంలో టన్నెల్ కూలిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అధికారులు ప్రమాదం జరిగిన టన్నెల్ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నామని నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రేపు ఉదయం సహాయక చర్యలు వేగవంతం అవుతాయన్నారు. ప్రస్తుతం సొరంగంలోకి పెద్ద ఎత్తున వచ్చిన బురదను తొలగించే పనిలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే 33.5 కి.మీ పనులు పూర్తయ్యాయని, మరో 9.5 కి.మీ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆదివారం సాయంత్రం వరకు స్పష్టత వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిలో ఇద్దరు జేపీ అసోసియేట్స్ కంపెనీ ఇంజినీర్లు, నలుగురు జార?ండ్ కూలీలు, మరో ఇద్దరు అమెరికాకు చెందిన రాబింగ్ కంపెనీ ఉద్యోగులు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ప్రపంచంలోనే రాబింగ్ కంపెనీ చాలా పెద్ద కంపెనీ. వివిధ దేశాల్లో 3వేల కిలోమీటర్లకు పైగా టన్నెల్స్ తయారు చేసిందన్నారు.

సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని కాపాడతామని స్పష్టం చేశారు. మరోవైపు సహాయక చర్యల బృందానికి ఆర్మీ సాయం కూడా లభించనుంది. ఇప్పటికే వచ్చిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలకు తోడు రెస్క్యూ ఆపరేషన్‌లో సాయం చేసేందుకు సైన్యానికి చెందిన 'ఇంజినీర్ టాస్క్‌ఫోర్స్ (ఈటీఎఫ్)' రంగంలోకి దిగనుంది. నిపుణులైన ఇంజినీర్లతో కూడిన ఈ బృందం వద్ద అత్యాధునిక పరికరాలు, వైద్యసామగ్రి, సాంకేతిక సాధనాలు ఉంటాయి. స్థానిక యంత్రాంగంతో ఈటీఎఫ్ కమాండర్ సమన్వయం చేసుకుంటున్నట్లు సైన్యం ఓ ప్రకటనలో తెలిపింది. అదనంగా ఓ రెస్క్యూ బృందం సహాయక యంత్రాలతో సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించింది. సైనిక ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పింది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి ప్రమాద ఘటనపై ఆరా తీశారు. సహాయక చర్యలకు కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయపనుల్లో నిమగ్నమయ్యాయి.

# మార్చి 1 నుంచి నిప్పుల కుంపటే

మరింత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా మార్చి 1 నుంచి తెలంగాణ నిప్పుల కుంపటిగా మారటం ఖాయమని అంటున్నారు. రానున్న 5 రోజుల పాటు కొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నా ఆ తర్వాత మాత్రం భానుడి భగభగలు తప్పవని అంటున్నారు. ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 35.3 డిగ్రీల నుంచి 38.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేటలో అత్యధికంగా 38.2 డిగ్రీలు, జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లో 38.1 డిగ్రీలు, నిర్మల్ జిల్లా గింగాపూర్‌లో 38.1 డిగ్రీలు, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దముద్నూర్‌లో 38 డిగ్రీల చొప్పున టెంపరేచర్ రికార్డయింది. ఇక ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. శుక్రవారం రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 16,293 మెగావాట్లు నమోదైనట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

ఇలా అత్యధిక డిమాండ్ నమోదవడం ఫిబ్రవరి నెలలో ఇది నాలుగోసారని చెప్పారు. గత ఏడాది మార్చి 8న అత్యధిక డిమాండ్ 15,623 మెగావాట్లు నమోదు కాగా ఫిబ్రవరి 5న 15,820 మెగావాట్లు నమోదై ఆ రికార్డును దాటేసింది. మళ్లీ ఈ నెలలోనే 10, 19 తేదీల్లో అంతకుమించి నమోదైనట్లు చెప్పారు. తాజాగా శుక్రవారం మళ్లీ అత్యధిక డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎప్పుడూ మార్చిలో అత్యధిక డిమాండ్ నమోదయ్యేదని.. ఈసారి మాత్రం ముందే నమోదైనట్లు చెప్పారు. ఇక ఎండలకు బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఉదయం 11 తర్వాత బయటకు వెళ్లకపోవటమే మంచిదని సూచిస్తున్నారు. చల్లని ప్రదేశాల్లో ఉండాలని.. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

# గ్రూప్-2 పరీక్షా యధాతదం

జరుగుతోందని ఈ ప్రచారాన్ని నమ్మవద్దని అభ్యర్థులకు సూచించింది. నేడు షెడ్యూల్ ప్రకారం పరీక్షలు జరుగుతాయని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. అయితే ఏపీపీఎస్సీ ప్రకటన తర్వాత పరీక్షలను వాయిదా వేయాలంటూ ఏపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేఖ రాసింది. రిజర్వేషన్ రోస్టర్ సమస్య నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని కోరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం గ్రూప్–2 పరీక్షల వాయిదాకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో జరిగిన టెలికాన్ఫరెన్స్ సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రోస్టర్ విధానంపై అభ్యర్థుల ఆందోళన తమ దృష్టికి వచ్చిందన్న చంద్రబాబు మార్చి 11న కోర్టులో విచారణ దృష్ట్యా అప్పటి వరకూ గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని ఏపీపీఎస్సీకి లేఖ రాసినట్లు తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాసిన లేఖపై ఏపీపీఎస్సీ చాలా సేపటి వరకూ స్పందించకపోవటంతో గ్రూప్ 2 నిర్వహణపై అభ్యర్థులలో అయోమయం నెలకొంది. చివరకు ప్రభుత్వ లేఖపై సమాధానం ఇచ్చిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయలేమని స్పష్టం చేసింది. ఆదివారం ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు పేపర్–1, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పేపర్–2 పరీక్ష జరుగుతుందని ఏపీపీఎస్సీ అధికారులు ధ్రువీకరించారు. అభ్యర్థులందరూ పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే సెంటర్ వద్దకు చేరుకోవాలని సూచించారు. గ్రూప్– 2 మెయిన్స్ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 175 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 92 వేల 250 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష రాయనున్నారు.

# హ్యాండ్ ఇస్తానని, షేక్ హ్యాండ్ ఇచ్చారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణా రాష్ట్రంలోని సిర్పూర్ నియోజకవర్గంలో నిన్నా మొన్నటి వరకు వేడెక్కిన రాజకీయం చప్పున చల్లారింది. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నారన్న వ్యవహారం సంచలనం సృష్టించింది. అయితే, అధిష్టానం జోక్యం చేసుకోవడం, ముఖ్యమంత్రి ఆయనతో మాట్లాడారు. దీంతో ఈ వ్యవహారం టీ కప్పులో తుఫానులా మారింది. సిర్పూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే నంబర్ 1 నియోజకవర్గం. కేవలం నంబర్లోనే కాదు రాజకీయంగా కూడా అదే స్థాయిలో కొనసాగుతుంటుంది. ఎప్పుడూ ఏదో వ్యవహారంతో రాష్ట్రస్థాయిలో నిలుస్తుంది. కొద్ది రోజులుగా జరుగుతున్న వ్యవహారం కూడా అదే స్థాయిలో వేడెక్కించింది. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాంగ్రెస్ పార్టీ వీడతానని స్పష్టం చేశారు. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల వల్ల కొద్ది రోజులుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు.

పక్క జిల్లాకు చెందిన ఓ నేత, ఎమ్మెల్సీ దండే విఠల్ ఇద్దరూ కలిసి సిర్పూరు నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. కోనేరు కోనప్పను పక్కనపెట్టి మరీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ఇలా అన్నింటిలో కోనప్ప పాత్ర నామమాత్రంగా మారింది. ఈ వ్యవహారం నచ్చని కోనప్ప కాంగ్రెస్ వీడాలని నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గానికి కేటాయించిన ఫ్లైఓవర్ రద్దు కావడం, గత ప్రభుత్వంలో ఆయన తీసుకువచ్చిన అభివృద్ధి పనులను సైతం పక్కన పెట్టడం కోనప్పను తీవ్ర అసంతృప్తికి గురి చేసిందని అంటున్నారు. ఇలా తన పాత్ర నామమాత్రం కావడంతో వారం రోజుల కిందట సమావేశం ఏర్పాటు చేసిన కోనేరు కోనప్ప తాను ప్రజల మనిషిని అంటూ చెప్పుకొచ్చారు. పార్టీలతో సంబంధం లేదని ప్రజల మద్దతుతో గెలుస్తున్నాని స్పష్టం చేశారు. కాంగ్రెసు దొంగల గుంపుగా విమర్శించారాయన. సిర్పూర్ కాగజ్నగర్లో కొత్త బిచ్చగాళ్లు తిరుగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లా పట్టి నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే కోనప్ప పిలుపునిచ్చారు. తాను ఏ పార్టీలో చేరడం లేదని స్వతంత్రంగా ఉంటానని కోనప్ప ప్రకటించారు. కోనప్ప నుంచి ఇలాంటి ప్రకటన రావడంతో కాంగ్రెస్ అధిష్టానం ఉలిక్కిపడింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన పార్టీని వీడితే తీరని నష్టం జరిగే అవకాశం ఉందని గమనించిన కాంగ్రెస్ ఆయన పార్టీ వీడకుండా చర్యలు తీసుకుంది. సీఎం కార్యాలయం నుంచి కోనప్పకు ఫోన్ వచ్చింది.

ముఖ్యమంత్రి కలవాలనుకుంటున్నారని శనివారం ఉదయం రావాలన్నది ఆ ఫోన్ సారంశం. సీఎంవో నుంచి ఫోన్ రావడంతో శనివారం ఉదయం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు కోనప్ప. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రులు సుదర్శన్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. అంతా కలిసి గంటపాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. సిర్పూర్ నియోజక వర్గ అభివృద్ధి, పెండింగ్ బిల్లులు, పనుల మంజూరుపై ముఖ్యమంత్రితో కోనప్ప మాట్లాడారు. వాటన్నంటికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. దీంతో కోనేరు కోనప్ప మెత్తబడ్డట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారం రాష్ట్రంలోనే సంచలనంగా మారింది. సిఎం హామీతో కోనప్ప రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడంతో సిర్పూర్ నియోజకవర్గ రాజకీయం మళ్ళీ వెడెక్కింది. రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో అన్న చర్చ మొదలైంది.

# త్రికరణ శుద్ధిగా లెక్కతేల్చాం

మొత్తం 8పేజీలో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించామని తెలిపారు. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకు పైగా కుటుంబాలు కులగణనలో పాల్గొన్నాయి.

### కులగణనతో సాహసోపేతమైన నిర్ణయం

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదని రేవంత్ తెలిపారు. కులగణనను న్యాయపరంగా, చట్టపరంగా చేశామన్నారు. 96.9 శాతం జరిగింది 3.1 శాతం కులగణన సర్వే రాలేదని ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంతమంది నాయకులు ఇంకా చేయించుకోలేదన్నారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలుగానే జనాభా శాతాన్ని చెప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 5 కేటగిరీలు ఉన్నాయన్నారు. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదని గుర్తు చేశారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని మోదీ చెప్పారని బీసీల లెక్క తేలితే మాకేంటి అని ఆ వర్గం అడుగుతారని బీజేపీ, బీఆర్ఎస్ భయపడుతోందన్నారు. చారిత్రాత్మకమైన, సాహసోపేతమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం తీసుకుంది భవిష్యత్‌లో కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

### కులగణనలో తప్పు ఎక్కడ ఉందో చూపించాలి

కులగణన తప్పు అయితే ఎక్కడ తప్పు ఉందో చూపించండి అని బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కులగణన సర్వే రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి. దానిని మీరు కాపాడుకోకపోతే మీకే నష్టం అని క్లాస్ తీసుకున్నారు. కట్టే పట్టుకొని కాపాడుకోండి. అంతా రేవంత్ రెడ్డే చూసుకుంటాడు. దేశంలో ఏ సీఎం చేయని సాహసం చేస్తున్నానని తెలిపారు. అంటే ఇప్పటికైతే ఇక రిజర్వేషన్లు ఉండవు కానీ తనకు మద్దతుగా ఉంటే రిజర్వేషన్లు తీసుకు వస్తానని రేవంత్ భరోసా ఇచ్చిటనట్లయింది.

# కట్నం డిమాండ్ క్రూరత్వం కాదు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా భార్యాబాధితుల కేసుల్లో వేధింపులు, ఒత్తిడి తట్టుకోలేక భర్తలు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు పెరిగిపోతూ ఉన్నాయి. అయితే సామాన్యులే కాకుండా సెలబ్రిటీలు కూడా బలవన్మరణానికి పాల్పడుతుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న ఒడిశాకు చెందిన ఓ ఫేమస్ ర్యాపర్ భార్య వేధింపులు తట్టుకోలేక ప్రాణాలు తీసుకున్న సంఘటన తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. అంతకుముందు బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఘటనతో దేశం మొత్తం ఒక్కసారిగా ఈ భార్యా బాధితుల సంఘటనతో ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలోనే భార్యా బాధితులు సోషల్ మీడియా వేదికగా ఇలాంటివి అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా మహిళలకు ఉన్న ప్రత్యేక చట్టాలను అడ్డు పెట్టుకుని భార్యలు భర్తలు, అతని కుటుంబ సభ్యులపై పగ తీర్చుకుంటున్నారనే వాదనలు ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటి సమయంలోనే తాజాగా ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. కట్నం డిమాండ్ చేయడం క్రూరత్వం కాదని వెల్లడించింది. భార్య నుంచి భర్త కట్నం డిమాండ్ చేయడాన్ని క్రూరత్వంగా పరిగణించలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. భర్త, అత్తమామల నుంచి పెళ్లి అయిన మహిళలకు రక్షణ కల్పించేందుకు 1983లో అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఐపీసీ సెక్షన్ 498ఏ ప్రకారం కట్నం డిమాండ్ క్రూరమైన నేరం కాదని స్పష్టం చేసింది. సెక్షన్ ప్రకారం 498ఏ ప్రకారం క్రూరత్వం అనేపదానికి విస్తృతమైన అర్థం ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసింది. కట్నం కింద భార్య కుటుంబానికి సంబంధించిన ఆస్తులు గానీ విలువైన వస్తువులు గానీ ఇవ్వాలని డిమాండ్ చేయడం చట్టవిరుద్ధమేనని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే కట్నం కోసం మహిళను శారీరకంగా, మానసికంగా వేధించడం మాత్రం క్రూరత్వం అవుతుందని స్పష్టం చేసింది. కేవలం భార్యను భర్త కట్నం డిమాండ్ చేశారనే ఆరోపణలతో 498ఏ సెక్షన్ కింద కేసు పెట్టకూడదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరాలీలతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. 498ఏ సెక్షన్‌ను ఉపయోగించుకుని భర్త, అత్తమామలు, అత్తింటివారిపై కొందరు మహిళలు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.


# కుంభమేళాలో 60 కోట్ల మంది భక్తుల పవిత్రస్నానాలు

**ప్రయాగరాజ్ (ప్రశ్న న్యూస్)** ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో ఇప్పటివరకు పుణ్య స్నానమాచరించిన భక్తుల సంఖ్య 60 కోట్లు దాటినట్లు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభమేళ శక్తిని ప్రపంచం మొత్తం కీర్తిస్తోందని చెప్పారు. ఇది ఇష్టంలేని కొందరు అపఖ్యాతి పాల్జేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. మహాశివరాత్రి నాటికి 60 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరిస్తారని ముందు అనుకున్నట్లు యోగి తెలిపారు. కానీ దానికి ముందే అంచనాలకు మించి భక్తులు హాజరయ్యారని పేర్కొన్నారు. కాగా, గత నెల 13న ప్రారంభమైన ఆ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజులు మాత్రమే జరగనుంది. దీంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళుతున్నారు. ఇక ఆఖరి రోజైన మహాశివరాత్రి (26న) నాడు ఇంకా భారీ మొత్తంలో భక్తులు వస్తారని యూపీ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఆలయంలో చోరీ

**బద్వేలు** బద్వేల్ కు అత్యంత సమిపంలో ఉన్న గోపవరం మండలం గోపవరం గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది ఆలయం లోని హుండీ కొందరు దొంగలు తీసుకువెళ్లి సమిపంలోని పొలాల్లో పడవేసి హుండీలోని దాదాపు లక్ష రూపాయల పైగా నగదు చోరీ చేసినట్లు గ్రామస్తులు స్వామి భక్తులు తెలిపారు విషయం తెలియడంతో గ్రామస్తులు భక్తులు వచ్చి ఆలయంలో ఇంకా ఏమైనా చోరీ జరిగిందా అని పరిశీలించారు

# యూట్యూబ్ ఛానల్ ముసుగులో స్పా సెంటర్ నిర్వహణ..



**విజయవాడ** విజయవాడ వెటర్నరీ కాలనీ సర్వీస్ రోడ్ లోని ఓ స్టూడియోపై పోలీసుల దాడి జరిగింది. పది మంది మహిళలు, 13 మంది విటులను అదుపులోకి తీసుకున్నారు. మహిళలంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారుగా గుర్తించారు. చలసాని ప్రసన్న భార్గవ్ యూట్యూబ్ ఛానల్ ను అడ్డం పెట్టుకుని స్పా సెంటర్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. భార్గవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు,. మాచవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మాచవరం సీఐ ప్రకాష్ మాట్లాడుతూ వెటర్నరీ కాలనీలో స్టూడియో 9 పేరున స్పా ముసుగులో వ్యభిచారం జరుగుతుంది. ఉత్తర భారత దేశమైన హిమాచల్ ప్రదేశ్ ఢిల్లీ ఉత్తరప్రదేశ్ నుంచి మహిళలను తీసుకువచ్చారు. ఆన్లైన్ ద్వారా విటులకు గ్యాలం వేస్తున్నారు. యూని సెక్స్ సెలూన్ పేరుతో క్రాస్ మసాజ్ లకు నిర్వహిస్తున్నారు. స్టూడియో 9 స్పా ఓనర్ చలసాని భార్గవ్ స్పాను నిర్వహిస్తున్నారని మేనేజర్ శ్యామ్ స్టేట్మెంట్ ఇచ్చాడు. సీసీ కెమెరాలు, హై సెక్యూరిటీ లాక్ డోర్లను స్పా సెంటర్ కు ఏర్పాటు చేసి పోలీసుల రాకను ముందుగానే గమనిస్తున్నారు. గతంలో అనేకసార్లు వీరిని హెచ్చరించాం. విజయవాడ నగరంలో స్పా పేరుతో క్రాస్ మసాజులు చేసేవారిపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఒక యూట్యూబ్ ఛానల్ కు కూడా చలసాని భార్గవ్ నిర్వహిస్తున్నట్లుగా సమాచారం ఉంది.. యూట్యూబ్ ఛానల్ ఉద్యోగులు ఎవరిని మేము అదుపులోకి తీసుకోలేదు విచారణ చేయలేదు. చలసాని ప్రసన్న భార్గవ్ ప్రస్తుతం పరారీలో

# సంపాదకీయం

## ఇండియానే ఊపేస్తున్న చావా

ఒక్క సినిమా.. ఇప్పుడు ఇండియాని కదిలిస్తోంది. ఒక్కడి చరిత్ర.. మరాఠాలందరినీ భావోద్వేగానికి గురిచేస్తోంది. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితకథతో తెరకెక్కిన ఛావా.. సినీ ప్రియుల్నే కాదు భారతీయులందరినీ కదిలిస్తోంది. తెరపై శంభాజీని చూసి.. ప్రతి ఒక్కరూ ఏడ్చేస్తున్నారు. శంభాజీ వీరత్వాన్ని తలచుకొని.. భావోద్వేగానికి గురవుతున్నారు. కానీ.. బొమ్మ పడ్డాక లెక్క మారిపోయిందఛావా.. ఇండియాలో లేటెస్ట్ సెన్సేషన్! అంతకుమించి.. సినీ లవర్స్‌కి, ముఖ్యంగా మరాఠాలందరికీ గట్టిగా కనెక్ట్ అయిన ఎమోషన్. కొన్ని కొన్ని సార్లు.. కొన్ని సినిమాలు ఎలాంటి అంచనాల్లేకుండానే రిలీజ్ అయిపోతుంటాయ్. థియేటర్లో బొమ్మ పడ్డాకే.. దాని వెయిట్ ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు టాకీస్‌లో నడుస్తున్న ఛావా కూడా అలాంటిదే! మూవీ టాక్.. ముందు టాకీస్ దాటింది. తర్వాత స్టేట్ బోర్డర్స్ దాటింది. సోషల్ మీడియాలో అయితే.. ఇంటర్నెట్ బారియర్స్‌ని బద్దలుకొట్టి.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని అందరికీ తెలిసేలా చేస్తోంది.ఛావా సినిమాని.. ఎవరూ ఓ సినిమాలా చూడట్లేదు. చూసిన ప్రతి ఒక్కరూ.. సినిమాతో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని, ఆయన వారసుడి పరాక్రమాన్ని తెరపై చూస్తూ.. మళ్లీ చరిత్రను గుర్తు చేసుకుంటున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ని.. మరాఠాలు తమ ఆత్మగౌరవానికి ప్రతీకగా చూస్తున్నారు. ఆ రోజుల్లో.. మొఘలులతో జరిగిన పోరాటం, మరాఠాల వీరత్వం, శంభాజీ పరాక్రమం, ఆయన అనుభవించిన నరకం, చేసిన త్యాగం.. ఇలా ప్రతి ఎలిమెంట్‌తో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌లో కూర్చున్నచోటే నిలబడి.. నివాళులర్పిస్తున్నారు. భావోద్వేగానికి గురవుతున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేదు. మరాఠా గడ్డపై పుట్టినోళ్లంతా.. ఇప్పుడు ఛావా సినిమాని ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు.నిజానికి.. దేవుడి సినిమాలు, దేశభక్తికి సంబంధించిన సినిమాలు రిలీజైనప్పుడు.. ఇలాంటి సీన్లు థియేటర్లలో కనిపిస్తూ ఉంటాయ్. తెలుగులో అన్నమయ్య, శ్రీరామదాసులాంటి సినిమాలు వచ్చినప్పుడు.. అంతా థియేటర్లకు క్యూ కట్టారు. దేవుళ్లకు, సినిమా పోస్టర్లకు పూజలు చేశారు. ఆ మధ్య వచ్చిన.. ఉరి సినిమాకు కూడా ఇలాంటి రెస్పాన్సే కనిపించింది. హౌ ఈజ్ ద జోష్ అనే స్లోగన్.. ఇండియా మొత్తం రీసౌండ్‌లో వినిపించింది. కానీ.. ఓ పీరియాడికల్ డ్రామాకు.. జనం నుంచి ఇంత స్పందన, ఈ రకమైన ఎమోషనల్ రియాక్షన్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. ఇప్పుడదే జరుగుతోంది. చరిత్ర సృష్టించి.. చరిత్రలో గొప్పగా నిలిచిపోయిన ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది.సినిమా.. చాలా మందికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయింది. మూవీ టాక్ విన్నాక.. థియేటర్లలో ఆడియెన్స్ ఎమోషనల్ రియాక్షన్స్ చూశాక.. అంతా తీరిక చేసుకొని మరీ.. సినిమాకు వెళ్తున్నారు. కనెక్ట్ అవుతున్నారు. అక్కడే ఏడ్చేస్తున్నారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రని తెరపై చూస్తూ.. పండగ చేసుకుంటున్నారు.ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటన చూశాక.. ప్రతి ఒక్కరూ ఆ పాత్రతో కనెక్ట్ అవుతున్నారు. థియేటర్‌కు వచ్చిన ప్రేక్షకులు.. క్లైమాక్స్‌లో భావోద్వేగానికి గురవుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ యాక్టింగ్ చూసివాళ్లంతా.. శభాష్ అంటున్నారు. ఊహించని విధంగా బ్లాక్ బస్టర్ అయిన ఈ సినిమాని.. అభిమానులు, మరాఠా ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తవగానే.. ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణలో సినిమా హాల్లోకి వచ్చేశాడు ఓ అభిమాని. ఇది చూసిన వారంతా.. జై శంభాజీ మహారాజ్ అంటూ నినాదాలు చేయడం వైరల్‌గా మారింది.చిన్నా, పెద్దా అనే తేడా లేదు. ఛావాను ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా చూసి చిన్నారులు చేస్తున్న నినాదాలు అందరినీ భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. శంభాజీ మహారాజ్‌కు జై, జై భవానీ.. నినాదాలతో థియేటర్లు దద్దరిల్లిపోతున్నాయి. ఇలాంటి వీడియోలు షేర్ చేస్తూ.. ఇది తాము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం అంటూ ఛావా మూవీ టీమ్ చెబుతోంది. సినిమా చూసిన చాలా మంది.. థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకొస్తున్నారు. ఛత్రపతి శివాజీ వారసుడి పరాక్రమాన్ని, వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు.దక్కన్ కా శివ! మరాఠాల ఛత్రపతి.. శివాజీ మహారాజ్! కాలగమనంలో.. సింహం పడిపోయి ఉండొచ్చు. కానీ.. అప్పటికి సింహం పిల్ల బతికే ఉంది. అతడే.. ఛత్రపతి శంభాజీ మహారాజ్. మరాఠాల.. ఛావా! ఛత్రపతి శివాజీ పెద్దకొడుకుగా.. ఆయన మరణానంతరం ఆయన వారసుడిగా మరాఠా రాజ్యాన్ని పాలించాడు శంభాజీ. తండ్రికి ఏమాత్రం తగ్గకుండా.. తాను ఉన్నంత వరకు మొఘులల గుండెల్లో భయం అనే టైమ్ బాంబుని పెట్టిన మొనగాడు ఛావా! అతను.. మరాఠాల ఆత్మగౌరవమే కాదు.. హిందుత్వ అస్థిత్వం కూడా! అందుకే.. ఛావా ఇంతలా జనానికి కనెక్ట్ అయింది.లక్షల మంది సైన్యంతో మొఘలులు చేసిన దండయాత్రల్ని.. వీరోచితంగా తిప్పికొట్టాడు శంభాజీ. శంభాజీ ధాటికి తట్టుకోలేక.. ఔరంగజేబు.. 27 ఏళ్ల పాటు ఉత్తర భారతంలోకి అడుగుపెట్టలేకపోయాడు. కొద్దికాలంలోనే.. శంభాజీ మెరుపు వీరుడిలా విజృంభించాడు. కొంకణ్ తీరంలో బలవంతపు మత మార్పిళ్లతో హిందువుల్ని హింసిస్తున్న వాళ్లని.. తరిమికొట్టాడు. శంభాజీ పోరాటం వల్లే.. హిందూ ధర్మ రాజ్యం వేళ్లూనుకొని పటిష్టంగా నిలిచింది. అఖండ భారతమంతటికీ విస్తరించింది.శివాజీ అస్తమయం తర్వాత.. ఔరంగజేబు హిందూ ధర్మ రాజ్యాన్ని నాశనం చేసేందుకు కక్షకట్టాడు. తన సమస్త బలగాలని, యుద్ధాలను మరాఠాల మీదే కేంద్రీకరించాడు. అప్పుడు కూడా వెన్ను చూపకుండా.. శంభాజీ మహారాజ్ ధర్మపోరాటాలు కొనసాగించాడు. ఆయన చేసిన యుద్ధాల కారణంగానే.. బుందేల్‌ఖండ్, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో.. హిందూ రాజ్యాలు మొఘలుల బారిన పడకుండా మనుగడ సాగించాయ్. అయినప్పటికీ.. మొఘల్ సైన్యాలు నాసిక్ నుంచి చొరబడి తమ సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు కుట్ర పన్నాయి.ఔరంగజేబు సేనలు ఐదేళ్ల పాటు ఎన్ని దొంగ యుద్ధాలు చేసినా.. శంభాజీ నాయకత్వంలో మరాఠా యోధులు వాటన్నింటినిటి తిప్పికొట్టారు. తండ్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ నుంచి నేర్చుకున్న గెరిల్లా వ్యూహాలతో.. మొగలాయిలకు చుక్కలు చూపించారు.1689లో.. కొంకణ్ ప్రాంతంలోని సంగమేశ్వర్ దగ్గర ఓ గ్రామంలో.. శంభాజీ తన కమాండర్లతో రహస్యంగా సమావేశమయ్యారు. ఆయన బావమరిది అయిన గాణోజీ షిర్కె.. అత్యంత హేయమైన ద్రోహానికి ఒడిగట్టాడు.ఈ రహస్య సమావేశానికి సంబంధించిన సమాచారం.. కొన్నిరోజుల ముందుగానే.. మొఘలులకు అందించాడు. వారితో చేతులు కలిపి.. పథకం ప్రకారం శంభాజీపై పెద్ద ఎత్తున దాడి చేశారు. ఈ దాడిలో.. శంభాజీ మహారాజ్‌ని, అతని సలహాదారుడు కవికలశ్‌ని బందీలుగా పట్టుకున్నారు. ఇస్లాం మతం స్వీకరిస్తే.. ప్రాణాలతో వదిలేస్తానన్నాడు ఔరంగజేబు. ఎన్ని చిత్రహింసలు పెట్టినా.. హిందువుగానే జీవిస్తాను.. హిందువుగానే మరణిస్తానన్నాడు ఛత్రపతి శంభాజీ మహారాజ్. హిందూ ధర్మం అనంతంగా ప్రవహిస్తూనే ఉంటుందని.. తాము మరణించినా సత్యం, ధర్మం జయిస్తామని నినదించి.. అమరులయ్యారు.శంభాజీ మహారాజ్ పాలనలో.. మొఘల్ దళాలు మరాఠా సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశాయ్. కానీ.. బీజాపూర్, గోల్కొండ తప్ప.. ఇతర ప్రాంతాల్ని స్వాధీనం చేసుకోలేకపోయాయ్. మొఘల్ పాలకులు చివరి క్షణం దాకా.. దక్కన్‌ని స్వాధీనం చేసుకోలేకపోయారు. ఔరంగజేబు మరణం తర్వాత.. మొఘల్ సామ్రాజ్యం నిరంతరం క్షీణించింది. కానీ.. ఛత్రపతి శంభాజీ మహారాజ్ మరణం తర్వాత కూడా.. మరాఠా సామ్రాజ్యం కొనసాగిందంటే.. మరాఠా యోధుల బలమేంటో అర్థం చేసుకోవచ్చు.మొత్తానికి.. ఛావా సినిమాతో.. శంభాజీ మహారాజ్ పరాక్రమం గురించి మళ్లీ చర్చ జరుగుతోంది. ఈ సినిమాపై.. అంతటా ప్రశంసల జల్లు కురుస్తోంది. హిందూ రాజ్య స్థాపనే లక్ష్యంగా.. తన పోరాటం సాగించిన ఛత్రపతి శివాజీ మహారాజ్.. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తే.. ఆయన వారసుడిగా.. దాదాపు తొమ్మిదేళ్ల పాటు అదే పోరాటాన్ని కొనసాగించి.. హిందూ ధర్మ రక్షణకు తన జీవితాన్ని అర్పించాడు.ఛత్రపతి శంభాజీ మహారాజ్. అందుకే.. ఛావా సినిమాకు ఇండియా ఇంతలా కనెక్ట్ అయింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ గొప్పతనాన్ని.. గుండెలకు హత్తుకుంటోంది.

# పద కవితా పితామహుడు, వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమయ్య

### - వేంకటేశ్వరస్వామిని కీర్తిస్తూ 32వేలకు పైగా కీర్తనలు రచించిన అన్నమయ్య

అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు వైశాఖమాసం విశాఖ నక్షత్రంలో ఒక శుభలగ్నంలో మూడు గ్రహాలు ఉన్నత దశలో వుండగా నారాయణసూరి, లక్కమాంబలకు నందకాంశమున పుత్రోదయమైనది, మగశిశువు గా ఉదయించాడు. సర్వధారి సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణిమ నాడు (మే 9, 1408) కడప జిల్లా లోని రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామములో అన్నమయ్య జన్మించాడు. 8వ యేట అన్నమయ్యకు ఆయన గురువు ఘనవిష్ణు దీక్షనొసగినపుడు అన్నమాచార్య నామం స్థిరపడింది. నారాయణసూరి ఆ శిశువునకు ఆగమోక్తంగా జాతకర్మ చేశాడు.అన్నమాచార్య తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు (సాధారణ భాషలో గేయాలను కూర్చేవారు). అన్నమయ్యకు పదకవితా పితామహుడు అని బిరుదు ఉన్నది. దక్షిణాపథంలో భజన సాంప్రదాయానికి, పదకవితాశైలికి ఆద్యుడు. గొప్ప వైష్ణవ భక్తుడు. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ని, అహోబిలము లోని నరసింహ స్వామి ని, ఇతర వైష్ణవ సంప్రదాయ దేవతలను కీర్తిస్తూ 32వేలకు పైగా కీర్తనలు రచించాడు . అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలలో భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం, భావలాలిత్యం పెనవేసికొని ఉంటాయి.కన్నడ వాగ్గేయకారుడు పురందరదాసు అన్నమయ్యను శ్రీనివాసుని అవతారంగా ప్రశంసించాడంటారు. (సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని శ్రీవైష్ణవసంప్రదాయంలో నమ్మకం ఉన్నది. ప్రధాన మందిరంలో ఘంట అవతారమని కూడా అంటారు). త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు అన్నమయ్య మార్గదర్శకుడు.చందమామ రావే జాబిల్లి రావే అంటే వేంకటేశుడు ముద్దలు తిన్నాడో తినలేదో కానీ, తెలుగు పిల్లలు మాత్రము గబుక్కున తింటారు. జోఅచ్యుతానంద జో జో ముకుందా అంటే ముకుందుడు నిద్ర పోతాడో లేదో కానీ తెలుగు పిల్లలు మాత్రము హాయిగా నిద్ర పోతారు.

అన్నమయ్య పాటలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలు. అవి తెలుగు సంస్కృతిలో ఒక భాగమై పోయినాయి; జనాల నోళ్ళలో నాటుకొని పోయినాయి. తుమ్మెద పాటలు, గొబ్బిళ్ళ పాటలు, శృంగార గీతాలు, ఆధ్యాత్మిక పదాలు - ఇలా మొత్తము ముప్పై రెండు వేల పాటలు వ్రాసాడు. 95 సంవత్సరాలు పరిపూర్ణ జీవితం గడిపిన అన్నమయ్య దుందుభి నామ సంవత్సరం ఫల్గుణ బహుళ ద్వాదశి నాడు (1503 ఫిబ్రవరి 23) పరమపదించాడు. రాగిరేకులమీద వ్రాసిన తిథుల కారణంగా అతని జన్మ, మరణ దినాలు తెలుస్తున్నాయి.

## నటరాజస్వామి ఆనందతాండవ క్షేత్రం చిదంబరం



పరమశివుడు నటరాజస్వామిగా ఆనంద తాండవం చేసిన మహాపుణ్యక్షేత్రం చిదంబరం. తమిళనాడులోని చిదంబరం పంచభూత క్షేత్రాల్లో ఒకటిగా యుగయుగాల నుంచి ప్రసిద్ధిపొందింది. పంచభూతాల్లో ఒకట్కెన ఆకాశతత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. 50 ఎకరాలుగా పైగా ఉన్న సువిశాల స్థలంలో విస్తరించివున్న ఈ క్షేత్రంలో శివ, కేశవ మందిరాలు ఉండటం విశేషం. వ్కెష్ణవులకు శ్రీరంగం ఎంత పవిత్రమో.. శైవులకు చిదంబరం అంత పవిత్రమైన మహాక్షేత్రమని పురాణ గ్రంథాలు పేర్కొంటున్నాయి. పంచభూత ఆలయాల్లోని శ్రీకాళహస్తి, కంచి, చిదంబరం ఒకే అక్షాంశంపై నిర్మితమై ఉండటం విశేషం.నటరాజస్వామి.. ఇక్కడ ఈశ్వరుడు నటరాజస్వామిగా దర్శనమిస్తాడు. నాట్యభంగిమలో ఉన్న స్వామి పాదం కింద అజ్ఞానం రాక్షసుడి రూపంలో ఉంటుంది.చేతిలో నిప్పు దుష్టశక్తులను నాశనం చేస్తుందని అర్థం. అలాగే మరో హస్తం సర్వజగత్తును పరిరక్షించేవాడని సూచిస్తుంది. ఢమరుకం జీవం పుట్టుకను సూచిస్తుంది. పరమశివుడు చిద్విలాస నాట్యాన్ని వీక్షించాలని ఆదిశేషువు ఆశిస్తాడు. అంత మహావిష్ణువు యోగ స్వరూపుడ్కెన పతంజలి రూపాన్ని ప్రసాదించి భూమిపైకి పొమ్మని ఆజ్ఞాపించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి.**స్థల పురాణం** 'చిత్' అంటే మనస్సు. అంబరం అంటే ఆకాశం అని అర్థం. ఎన్నో యుగాలకు ముందు పరమేశ్వరుడు ఇక్కడి తిల్లై వనాల్లో విహరించేవాడు. శివుడు భిక్షువు రూపంలో తిరుగు తుంటే మోహిని అవతారంలోని విష్ణుమూర్తి ఆయనను అనుసరిస్తాడు. పార్వతీనాథుని ప్రకాశ ̃వంతమైన తేజస్సుకు మునుల సతీమణులు ఆశ్చర్యానికి లోనవుతారు. దీంతో ఆగ్రహించిన ము నులు సర్పాలను వదులుతారు. లయకారకుడ్కెన శివుడు వాటిని మెడకు, నడుముకు కట్టుకుం టాడు. ఈ సంఘటనతో మరింత ఆగ్రహించిన మునులు ఒక రాక్షసుడిని పంపుతారు. శివుడు ఆ రాక్షసుడి వీపు మీద కాలు మోపి కదలకుండా చేస్తాడు. అనంతరం ఆనందతాండవం చేస్తాడు. దీంతో భగవంతుని నిజ స్వరూపాన్ని గ్రహించిన మునులు ఆయనను శరణు వేడుకుంటారు. చిదంబర రహస్యమంటే.. ఈ క్షేత్రంలో స్వామి విగ్రహ, ఆకార రహిత ఆకాశ, స్ఫటిక లింగ రూపాల్లో ఉంటారు. అయితే, విగ్రహాన్ని మాత్రమే చూడగలం గానీ ఇతర రూపాలను చూడలే ము. చిత్‌సభానాయక మండపంలోని స్వామివారు ఆకాశ రూపంలో కంటికి కనిపించకుండా ఉంటారు. పురోహితులు మందిరంలోని తెరను తొలగించి హారతిని ఇస్తారు. భగవంతుడు ఆదియును అంతమును లేనివాడు అనేందుకు ఇంతకన్నా నిదర్శనం ఉండబోదు. మన అజ్ఞానాన్ని తొలగించుకొని భగవంతున్ని సన్నిధిని వీక్షించడంతో దివ్యానుభూతి కలుగుతుంది.**గోవిందరాజస్వామి సన్నిధి :** ఆలయ ప్రాంగణంలోనే శ్రీ గోవిందరాజస్వామి మందిరం ఉంది. శివ,కేశవ మందిరాలు ఒకే ప్రాంగణంలో ఉండటం అరుదైన విశేషం. హరి, హరులకు ఎలాంటి భేదాలు లేవని ఈ క్షేత్రం నిరూపిస్తోంది. 108 దివ్యదేశాల్లో ఒకటిగా గోవిందరాజస్వామి ఆలయాన్ని పేర్కొంటారు. కులశేఖర ఆళ్వారు తన రచనల్లో ఈ ఆలయాన్ని ప్రస్తావించారు. మానవదేహానికి ప్రతీక.. ఆలయం మానవ దేహానికి ప్రతీకగా ఉంటుందని పెద్దలు చెబుతారు. నమఃశివాయ మంత్రంలో 21,600 బంగారు పలకలను వినియోగించారు. ఒక మనిషి ప్రతిరోజూ తీసుకునే శ్వాస ప్రక్రియతో ఈ సంఖ్య సరిపోతుంది. అలాగే చిత్‌సభ (పొన్నాంబళం)లో 72 వేల మేకులు వాడారు. ఇది మన దేహంలోని నరాల సంఖ్య అని చెప్పవచ్చు. ఇలా అనేక విశేషాల సమాహారంతో కూడిన చిదంబర క్షేత్ర సందర్శన మనకు మంచి ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తుంది.**ఎలా చేరుకోవాలంటే..** తమిళనాడులోని కడలూర్ జిల్లాలో చిదంబరం ఉంది. చెన్నై ఎగ్మూర్- తంజావూర్ రైలు మార్గంలో చిదంబరం చేరుకోవచ్చు. పుదుచ్చేరి విమానాశ్రయంలో దిగి ప్రైవేటు వాహనాల ద్వారా చిదంబరం వెళ్లొచ్చు. దేశంలోని పలు నగరాల నుంచి రోడ్డు మార్గం ద్వారా ఈ క్షేత్రానికి చేరుకునే సదుపాయముంది.

## రాత్రిపూట అన్నం తినొచ్చా? తినకూడదా? ఒకవేళ తింటే ఏమవుతుంది?



భారతదేశంలోని ప్రజల ప్రధాన ఆహారంలో అన్నం ఒకటి. చాలా మంది అన్నంలో రకరకాల కూరలు, పచ్చళ్లు, వెజ్, నాన్‌వెజ్‌లలో నచ్చిన ఆధరువులు కలుపుకుని తినడానికి ఇష్టపడతారు. అన్నంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. దీనితోపాటు ఇందులో ప్రోటీన్, కొవ్వు, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఉంటాయి. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో చాలామంది రాత్రిపూట అన్నం తినడం మానేస్తున్నారు. దీంతో అన్నం తినాలా వద్దా అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. బియ్యంలో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్ ఉంటుంది. ఇది మనం మన రోజు వారీ పనులను సులభంగా చేసుకునేందుకు అవసరం అయ్యే శక్తిని అందిస్తుంది. అన్నం సులభంగా జీర్ణమవుతుంది. పొట్టకి, జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. దీనివల్ల శరీరంలోని అన్ని భాగాలకు పోషకాలు అందుతాయి. ఇది తన పనితీరును సాఫీగా నిర్వహిస్తుంది.

ప్రతిదానికి దాని ప్రయోజనాలతో పాటు కొన్ని ప్రతికూలతలు కూడా ఉంటాయి. మీరు బరువును తగ్గించుకోవాలనుకుంటే మాత్రం రాత్రిపూట అన్నం తినకండి. దాని బదులు బ్రౌన్ రైస్ బెటర్. దీనివల్ల పిండి పదార్థాలకు బదులుగా ఫైబర్ లభిస్తుంది. దీంతో ఆహారం నుంచి ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ పొందవచ్చు.

# అంతుచిక్కని వైజ్ఞానిక అద్భుతమే అంతరిక్షం

### (4 - 10 అక్టోబర్ "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు" సందర్భంగా)

అంతర్జాతీయంగా ప్రపంచదేశాల్లో శాస్త్రసాంకేతిక నవవిప్లవ ఫలాలు సగటు మానవుని జీవితంతో ఊహించ లేనంత మార్పును తెచ్చాయి. విశ్వమానవాళి సంక్షేమానికి, సులభతర జీవన విధానానికి శాస్త్ర పరిశోధనలు ఊతం ఇస్తూనే ఉన్నాయి. అరచేతిలో స్మార్ట్ ఫోన్ వైకుంఠం వెలసి, విశ్వాన్ని కుగ్రామం చేసింది. ప్రయోగశాల నుండి ఖగోళం దాకా, వంటింటి నుంచి గ్రహాల దాకా మానవుడు సృజించని తావు లేదు, అర్థచేసుకోని అంశం లేదు. భూగ్రహాన్ని అర్థం చేసుకోవడాని అంతరిక్షం నుంచి పరిశోధనలు కావాలి. అనంత అంతరిక్షంలో లెక్కకు మించిన నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు లాంటి అతిభారీ ఆకారాలు ఉన్నాయి. అంతరిక్షంలోని పాలపుంతలోగల సూర్యమండలంలో భానుడు కేంద్రంగా నవ గ్రహాలు, సహజ ఉపగ్రహాలు ఉన్నాయి. అనేక గ్రహాలలో భూగ్రహం మాత్రమే జీవ మనుగడకు అనుకూలంగా ఉందని మన నమ్మకం. అంతరిక్షంలో విహరించి గ్రహాలను, ఉపగ్రహాలను శోధించేందుకు మరియు భూగ్రహ రహస్యాల గుట్టు విప్పేందుకు ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు ముమ్మరంగా జరుతూనే ఉన్నాయి. అంతరిక్ష అంతు చూడడం, మానవాళి జీవనశైలిలో సకారాత్మక మార్పులు తేవడానికి ప్రపంచ దేశాలు అంతరిక్ష ప్రయోగాలకు అతి ప్రాధాన్యతలను ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రతి ఏటా అక్టోబర్ 04 నుండి 10 వరకు విశ్వవ్యాప్తంగా "ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల"ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. 06 డిసెంబర్ 1999న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను సభ్యదేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష చరిత్రలో 04 అక్టోబర్ 1957న ప్రథమ మానవ నిర్మిత భూ ఉపగ్రహం (ఎర్త్ శాటలైట్), స్పుత్నిక్-1ను అంతరిక్షంలోకి ప్రయోగించగా, 10 అక్టోబర్ 1967న బాహ్య అంతరిక్ష ఒప్పందం(అవుటర్ స్పేస్ ట్రీటి)లో సంతకాలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వారోత్సవాలలో ఐరాస సభ్యదేశాలకు చెందిన విద్యాలయాలు, ప్రభుత్వ వేదికలు, అంతరిక్ష సంస్థలు, ప్రదర్శనశాలలు, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, సామాన్యులకు అంతరిక్ష పరిశోధనలు మరియు రహస్యాలను వివరించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2020' నినాదంగా "ఉపగ్రహాలు జీవితాలను మెరుగుపరుస్తాయి (శాటెలైట్స్ ఇంప్రూవ్ లైఫ్)" తీసుకున్నారు. సామాన్య ప్రజానీకంలో అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంచడం, అంతరిక్షశాస్త్రం పట్ల ఆసక్తిని కలిగించడం, అంతరిక్ష పరిశోధనలతో మానవాళి సుస్థిరాభివృద్ధి, అంతరిక్ష శాస్త్రజ్ఞుల సేవలు గుర్తించడం, యువతను వైజ్ఞానిక, సాంకేతిక, ఇంజనీరింగ్ మరియు గణితశాస్త్రాల వైపు దృష్టి మరల్చడం మరియు అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచదేశాలను సమన్వయ పరచడం లాంటి అంశాలను చేపడతారు. గత ఆరు దశాబ్దాలుగా పలు అంతరిక్ష సంస్థలు కృత్రిమ ఉపగ్రహాలను ప్రయోగిస్తూ, పరిశోధిస్తూ, సాంకేతిక ఫలాలను సకల మానవాళి సౌభాగ్య సన్నిధికి చేర్చడంలో అనేక మైలు రాళ్ళు దాటుతూ వస్తున్నది. మన అంతరిక్ష పరిశోధనల పుణ్యాన వాతావరణ హెచ్చరికలు, టివిలో ప్రత్యక్ష ప్రసారాలు, స్మార్ట్ ఫోన్ విప్లవాలు, జిపియస్ టెక్నాలజీ లాంటి అద్భుతాలు సుసాధ్యం అయ్యాయి. నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ మొదటిసారి (20 జూలై 1969న) ఇంద్రమండలంపై అడుగిడి అర్థశతాబ్దం దాటింది. సూక్ష్మ, చిన్న మరియు 10 సెంటీమీటర్ల ఘనాకారం ఉపగ్రహాలను చవకగా ప్రయోగించే స్థాయికి చేరాం. రిమోట్ సెన్సింగ్, గురుత్వాకర్షణ, పర్యావరణ పరిజ్ఞానం, అంతరిక్ష శాస్త్రం, గ్రహవ్యవస్థ, ఆస్ట్రానమీ, మెటీరియల్ సైన్స్, జీవశాస్త్రం, రసాయనశాస్త్రం, భౌతికశాస్త్ర రంగాల్లో విప్లవాత్మక అంతరిక్ష పరిశోధనలు జరుగుతున్నాయి. ఐఓటి మరియు ఎంబెడెడ్ వెబ్ టెక్నాలజీ, కెమెరా సెన్సార్స్, జిపియస్, కమ్యూనికేషన్ మరియు ఇంటర్నెట్ లాంటి ఆధునిక విప్లవానికి అంతరిక్ష పరిశోధనలే పునాదులు వేశాయి. ఇండియా అంతరిక్ష చరిత్రలో 1969లో తొలి అడుగుగా స్వయంప్రతిపత్తి గల "భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో"ను నెలకొల్పడం జరిగింది.

ప్రతిష్టాత్మక ఇస్రో నేతృత్వంలో ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లింగ్ మరియు ప్రయోగించడం జరుగుతోంది. అంతరిక్ష ఉపగ్రహ ప్రయోగ వాహనాలను తయారుచేయడం, శ్రీహరికోట ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుండి అంతరిక్ష కక్ష్యలోకి చేర్చడం తేలికైంది. ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరులో, అంతరిక్ష ఉనువర్తన కేంద్రం అహమ్మదాబాద్, విక్రం సారాబాయ్ అంతరిక్ష కేంద్రం తిరువనంతపురం, సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం శ్రీరరికోట, మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ హసన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్? లాంటి ప్రపంచ ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు ఇస్రో సొంతం కావడం మనందరికీ గర్వకారణం. 1975లో రష్యా నుండి ఇస్రో ప్రయోగించిన మొదటి భారత ఉపగ్రహం ఆర్యభట్టా, 1980 భారత్ స్వతంత్రంగా ప్రయోగించిన రోహిణి, ఇన్సాట్, జీసాట్, పియస్‌యల్‌వి, జియస్‌యల్‌వి వరకు అనేక మైలు రాళ్ళు విజయవంతంగా దాటుతూ వస్తోంది. చంద్రయాన్-1 మరియు చంద్రయాన్-2ల ద్వారా చంద్రమండలం చేరడం, మార్స్ ఆర్బిటర్ మిషన్ మరియు 2021లో కక్షలోకి వ్యోమగామిని పంపే లక్ష్యాలను ఇస్రో పెట్టుకుంది. అనంత అంతరిక్షంలో దాగి ఉన్న విశ్వాంతరాళ రహస్యాలను బయటకు తీసి, ప్రపంచ మానవాళి సుఖ సౌభాగ్యాలకు పూల బాటలు వేయాలనే అంతరిక్ష సంస్థల ఆశలు సఫలం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## చిన్నారుల అంతు లేని సామర్థ్యానికి
# నిదర్శనంగా నిలిచింది



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) రెయిన్ బో ఈ స్మార్ట్ స్కూల్ నందు ప్రీ ప్రైమరీ విద్యార్థులచే విద్యా వైభవం ప్రదర్శన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు తాము తరగతి గదిలో నేర్చుకున్న వివిధ అంశాలను కహానీ, ఖేల్, గానా,అనగా ఆటలు , కథలు,పాటలు మరియు నృత్యాల ద్వారా వివరించడం జరిగింది ఈ కార్యక్రమం చిన్నారుల అంతు లేని సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది. పిల్లలు తాము వివరించే అంశాలను ఆత్మ విశ్వాసం తో మరియు ఆనందం తో వివరించడం ద్వారా ప్రతి ఒక్కరిని ముగ్ధులను చేశారు. ఆకర్షణీయమైన గేమ్స్ నుంచి మనోజ్ఞ మైన కథల వరకు విద్య వైభవం యొక్క ప్రతి క్షణం ఉత్సాహ భరితం గా నడిచింది తల్లిదండ్రులు మరియు సందర్శకులు పిల్లల్నానాన్ని వారి ఆత్మ ధైర్యాన్ని, స్పష్టత తో వ్యక్త పరచ గలిగే సామర్థ్యాన్ని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమం ఖాన్స్ రెయిన్ బో ఈ స్మార్ట్ స్కూల్ లో అకాడెమిక్స్ కి మాత్రమే కాకుండా ప్రీ ప్రైమరీ నుంచే 21వ శతాబ్దపు స్కిల్స్ పై తీసుకొనే శ్రద్ధ ను నొక్కి చెబుతుంది విద్యా వైభవం కేవలం ప్రదర్శన మాత్రమే కాదు ,ఇది విద్యార్థుల భవిష్యత్తు కు బాట గా కరస్పాండెంట్ ఏ పీ ఖాన్ తెలిపారు. సహకరించిన తల్లిదండ్రుల కు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేసారు.

## ఈసిఐఎల్ చౌరస్తాలో దారుణ హత్య
## కన్న తండ్రినే కడతేర్చిన కసాయి కొడుకు





**కాప్రా (ప్రశ్న న్యూస్)** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో నడి రోడ్డు మీద జనాలు చూస్తుండగానే కన్న తండ్రిని కొడుకే దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లాలా పేటకు చెందిన ఆరెల్లి సాయి కుమార్ (25సం)తన తండ్రి ఆరెల్లి మొగిలిని (45సం )కుషాయిగూడ చౌరస్తాలో అందరూ చూస్తుండగానే దారుణంగా కత్తితో పొడిచి చంపాడు తన తండ్రి తాగి వచ్చి తనను తన కుటుంబ సభ్యులను రోజూ శారీరకంగా, మానసికంగా వేదిస్తున్నాడని అది తట్టుకోలేక శనివారం మధ్యాన్నం తండ్రిని వెంబడించి ఈ సి ఐల్ చౌరస్తాలో తనతో తెచ్చుకున్న కత్తితో విచక్షణా రహితంగా పొడిచి చంపినట్లు ప్రాథమిక విచారణలో బాగంగా తెలిపారు. గాయపడిన మొగిలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరించిన పోలీసులు చికిత్స పొందుతూ మరణించిన్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందుతున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తునట్లు పోలీసులు తెలిపారు.

# కుబేర టైటిల్‌పై వివాదం

**- టైటిల్ మాది న్యాయం చేయాలని కోరిన త్రిశక్తి ఎంటర్ప్రైజెస్**

కుబేర టైటిల్ పై వివాదం నెలకొంది. ఆ టైటిల్ తమదేనంటూ త్రిశక్తి ఎంటర్ప్రైజెస్ ప్రొడ్యూసర్, నరేందర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో న్యాయవాది రాజేష్, కో ప్రొడ్యూసర్లు రజనీకాంత్, మల్లేష్ లతో కలిసి మాట్లాడారు. అన్ని అనుమతులు పొందిన కుబేర టైటిల్ ను కాపీ చేసి ఇప్పుడు కుబేర టైటిల్ కు ముందు శేఖర్ కమ్ముల అని పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.

ఇది తమకు తీవ్రంగా నష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై తాము ఫిలిం ఛాంబర్ లో ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకపోగా తిరిగి తమనే బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తాము చట్ట ప్రకారం కుబేర టైటిల్ విషయంలో కోర్టును ఆశ్రయించామని చెప్పారు. తమ కుబేర టైటిల్ని కాపీ చేసిన ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు స్పందించాలని డిమాండ్ చేశారు మాకు. టైటిల్ ను మార్చాలి, టైటిల్ ను వాడితే వాటాను చెల్లించాలి, చట్ట ప్రకారం నష్ట పరిహారాన్ని చెల్లించి కుబేర టైటిల్ ఫాంటును వాడుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే న్యాయపోరాటం కొనసాగుతుందని చెప్పారు.

# హోటల్ ధ్వంసం కేసు..ఒకరు అరెస్టు

**హైదరాబాద్** లాలగూడ పీఎస్ పరిధిలో హోటల్ లో దాడి చేసి సిబ్బందిని గాయపరిచిన సలీం అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. లాలగూడ లోని సూపర్ స్టార్ హోటల్ లో బిర్యానీ తీసుకున్న తరువాత హోటల్ సిబ్బంది డబ్బులు అడగడం తో నన్నే డబ్బులు అడుగుతారా అని సలీం మరో వ్యక్తి జావేద్ లు కలిసి హోటల్ లో రాడ్డు తో ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో పాటు సిబ్బంది పై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా తన సోదరుడు రౌడీ షీటర్ అని చెప్పి హోటల్ లో దౌర్జన్యం చేసేవాడని సలీం పై పిర్యాదు అందినట్లు పోలీసులు తెలిపారు. నిన్న రాత్రి పరారీలో సలీం ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా కేంబ్రిడ్జ్ స్కూల్ స్పోర్ట్స్ డే వార్షికోత్సవం

**హైదరాబాద్** హైదరాబాద్ అంబర్పేట మున్సిపల్ మైదానంలో శనివారం ఉదయం గోల్నాక లోని కేంబ్రిడ్జ్ స్కూల్ స్పోర్ట్స్ డే వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు. స్కూల్ నిర్వాహకుడు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ యాసిన్ షరీఫ్ అతిధులను ఆహ్వానించాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు హాజరై స్వర్గీయ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించి స్పోర్ట్స్ డే జెండా ఆవిష్కరణ చేసి స్పోర్ట్స్ డేని ప్రారంభించాడు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు చదువులతోపాటు ఆటలలో రాణించాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అవకాశాలను కల్పిస్తుందని ఆదిశగా విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకెళ్లాలని అన్నాడు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ఆటల పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు మన్మోహన్ సింగ్ వేషధారణతో కూడిన చిన్నారుల లగునాటికలు నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నయి. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ యాదవ్ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్ ఆనంద్ గౌడ్ శ్రీమంత్ గిరి తదితరులు పాల్గొన్నారు.

అతిథులను కేంబ్రిడ్జ్ స్కూల్ నిర్వాహకుడు మహమ్మద్ యాసిన్ షరీఫ్, స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ అబదుల్ల సత్కరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి మన్మోహన్ సింగ్ వేషధారణలో ఉన్నటువంటి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు అతిధులు. కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ అసిమా అంతుల్ల కోఆర్డినేటర్ మోహిన్ అహ్మద్ షేక్ అబూ బాకర్ తదితరులు విద్యార్థులను కోఆర్డినేట్ చేశారు.

# ఆలయంలో చోరీ

**బద్వేలు** బద్వేల్ కు అత్యంత సమీపంలో ఉన్న గోపవరం మండలం గోపవరం గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది ఆలయం లోని హుండీ కొందరు దొంగలు తీసుకువెళ్లి సమీపంలోని పొలాల్లో పడవేసి హుండీలోని దాదాపు లక్ష రూపాయల పైగా నగదు చోరీ చేసినట్లు గ్రామస్తులు స్వామి భక్తులు తెలిపారు విషయం తెలియడంతో గ్రామస్తులు భక్తులు వచ్చి ఆలయంలో ఇంకా ఏమైనా చోరీ జరిగిందా అని పరిశీలించారు

# ప్లాస్టిక్ వద్దనండి పర్యావరణని కాపాడండి




**బాపట్ల (ప్రశ్న న్యూస్)** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో"ప్లాస్టిక్ వద్దనండి, పర్యావరణాన్ని కాపాడండి"అనే నినాదంతో ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ర్యాలీని బాపట్ల పట్నంలోని సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం జండా ఊపి ర్యాలీని ప్రారంభించినారు. మన జీవితాన్ని ప్లాస్టిక్ ఎలా ఆక్రమించిందో, మీ కూరగాయలు పూలు పళ్ళ ఉప్పులు పప్పులు పెరుగు పాలు బట్టలు మందులు అన్ని ప్లాస్టిక్ లో వస్తున్నాయి చుట్టూ ఒక సారి పరికించి చూడండి మీ ఇల్లు వాకిలి మీ ఇంటి ముందు రోడ్డు మీద చెత్త మీ పారని మురుగుకాలువ అంతా ప్లాస్టిక్ మయం. ఇది మనకు తేలికగా కనిపిస్తున్న ఆక్రమణ , కనిపించని ఆక్రమణ చాలా ఉంది. అందువలన ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించి ప్లాస్టిక్ సంచులను (అనగా కవర్లను) ఉపయోగించవద్దని పిలుపునిచ్చినారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్ బోస్ మాట్లాడుతూ మనం పారేసిన ప్లాస్టిక్ నుండి సూర్య రశ్మి మూలన మరియు ఇతర రసాయనిక ప్రక్రియల మూలంగా బిస్ఫెనాల్స్, థాలేట్స్ వంటి రసాయనాలు బయటికి వచ్చి మనుషులు జంతువుల శరీరాల్లో చేరి హార్మోన్ల సమతుల్యత ని దెబ్బ కొట్టి పిల్లలు పుట్టక పోవటం ,ఊబకాయం, మెటబాలిక్ జబ్బులు అంటే మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ల కు కారణ మవుతున్నాయ్, ఈ ప్లాస్టిక్స్ క్రమేణా విచ్ఛిత్తి చెంది కంటికి కనపడని సైజ్ లో అంటే మైక్రోప్లాస్టిక్స్ గా మన రక్తం లోకి ప్రవేశించి రక రకాల జబ్బులకు కారణమవుతున్నాయి. అందువలన ప్రతి ఒక్కరూ అవగాహనతో ప్లాస్టిక్ ను వినియోగించుకోకుండా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాలని కోరినారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మనం చెత్తతో మూట కట్టి పారవేసిన ప్లాస్టిక్ సంచులను ఆహారమనుకొని తిని ఆవులు గేదెలు వంటి మూగ జీవిలు వాటి ప్రేగులకు అడ్డుపడటం వలన జబ్బులబారిన పడుతున్నాయి, మురుగు కాలువలు నిండి పోయి నీటి ప్రవాహాన్ని తగ్గించి దోమలు ఈగలు మరియు దుర్గంధం వ్యాప్తికి దోహద పడుతున్నాయి, కాలువల నుంచి సముద్రం లోకి ప్రవేశించి సముద్ర జీవుల్ని నాశనం చేస్తున్నాయి, పారవేసిన ప్లాస్టిక్ తాళ్ళ వలల్లో ఇరుక్కుని తిమింగలాలు వంటి పెద్ద పెద్ద జంతువులు సహితం నాశనమవుతున్నాయి. పరిస్థితి చివరికి జీవ జాతి మనుగడను దెబ్బ కొట్టేంతగా పరిణమించింది, మనం చేజేతులా తెచ్చుకున్న సమస్యను పరిస్థితి చేజారే లోపల మనమే పరిష్కరించుకోవాలి అని తెలియపరుస్తూ ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరినారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మరియు మానవతా జాయింట్ సెక్రెటరీ కోలా పద్మజ మాట్లాడుతూప్లాస్టిక్ వద్దనండి పర్యావరణను కాపాడండి ,జీవకోటిని రక్షించండి, విద్యార్థులు తల్లిదండ్రులు మంచి అవగాహనతో ప్లాస్టిక్ వస్తువులను ముఖ్యంగా వాటర్ గ్లాస్ లను టీ కప్పులను భోజనాలు చేసే విస్తర్ల సైతం విస్మరించి గుడ్డ సంచులను కాగితపు గ్లాసులను కప్పులను ఉపయోగించుకోవాలని విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ బాపట్ల పట్టణం ప్రధాన వీధుల గుండా ఆంజనేయ స్వామి గుడి స్టేట్ బ్యాంకు రోడ్డు గడియార స్తంభం జి బి సి రోడ్డు మీదగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద చేరుకున్నది. పై కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు ఎం. సుబ్బారావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ ఎం ప్రసన్నాంజనేయులు, సభ్యులు గురజాల శ్రీనివాసరావు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ జి శాంతారామ్, హరిప్రసాద్, రఘురాం బి. అనంత కుమారి, మహిళా సమాఖ్య సెక్రెటరీ ప్రసన్న లక్ష్మి, మంజులత, కన్యాకుమారి, ట్రెజరర్ కేశవులు, వాసుదేవరావు, సూరిబాబు, జి వెంకటేశ్వర్లు బి. వంశీ దీపక్, ఏ .రవికుమార్ కే రవీంద్ర పాల్గొన్నారు. పట్టణంలోని అగ్రికల్చర్ కాలేజీ, సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల, ఏవివి ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, ఫుడ్స్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్, మున్సిపల్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి దివ్యౌషధం తెల్లకల్లు

**- ప్రకృతిసిద్ధంగా లభించే కల్లునే సేవించాలి**
**- కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం**
**- ఇంగ్లీస్ మందులు ఆరోగ్యానికి హానికరమే**
**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని** తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం ఉదయం మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడులు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ,బీర్‌లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హానికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు. ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## 36 పేజీల్లతో అతిపెద్ద శుభలేఖ...

పెళ్ళి పుస్తకం ముద్రించి బంధుమిత్రులను అహ్వానించిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన కుటుంబం పెళ్ళిలు... పేరంటాలకు సామాజిక మాధ్యమాలను ఉపయోగించి ఆహ్వానాలు పలికే రోజులవి. ఇలాంటి పరిస్థితుల్లో కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన ఓ కుటుంబం హిందూ వివాహం విశిష్టత... వివాహం సందర్భంగా జరిగే ఘట్టాలు వివరిస్తూ 36 పేజీలతో పెళ్ళిపుస్తకం ముద్రించి బంధుమిత్రులను ఇచ్చి ఆహ్వానించడం అందర్నీ ఆకర్షిస్తోంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సుద్దాల శ్రీనివాస్ శ్రీదేవి దంపతులకు ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు. మొదటి కూతురు కూతురు రవళిక సిఏ పూర్తి చేసింది. ఇటీవల కామారెడ్డి పట్టణానికి చెందిన నాగేంద్ర బాబుతో పెళ్ళిసంబంధం కుదిరింది. ఈనెల 23న వివాహ ముహూర్తం ఖరారు చేసుకున్నారు. పెళ్లికి బంధుమిత్రులను ఆహ్వానించేందుకు శుభలేఖ తయారు చేయాలని సంకల్పించి రొటీన్ కు భిన్నంగా అందర్నీ ఆకర్షించేలా తమ ప్రత్యేకతను చాటుకునేలా అతిపెద్ద శుభలేఖ పెళ్ళి పుస్తకం ముద్రించారు. హిందు వివాహం యొక్క ప్రత్యేకతను చాటి చెప్పేలా ఒక్కొక్క పేజీలో పెళ్ళి తంతులో జరిగే వివరాలను పొందుపరిచి 36 పేజీలతో వివాహ ఆహ్వాన పత్రికను రూపొందించారు.

ఆహ్వాన పత్రిక పెళ్ళిపుస్తకంలో వివాహానికి సంబంధించిన కళ్యాణ సంస్కృతి, పెళ్లిచూపులు, పాణిగ్రహణ శుభముహూర్త పత్రిక, పెళ్లి కుమార్తెను చేయుట ,పెళ్లి కుమారుని చేయుట, వరపూజ, వధువును గంపలో తెచ్చుట, తెరసాల, కన్యాఫలం, మాంగల్యపూజ, జిలకర బెల్లం, తలంబ్రాలు, బ్రహ్మముడి, సప్తపది, ఉంగరాలు తీయించుట, అప్పగింతల పాటతో పాటు పెళ్లిలో జరిగే 36 రకాలతంతుల గురించి వివరిస్తు పెళ్ళి పుస్తకం తయారు చేశారు. పుస్తక రూపంలో ముద్రించిన వివాహ ఆహ్వాన శుభలేఖ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. సుద్దాల శ్రీనివాస్ శ్రీదేవి దంపతులు పెళ్ళికూతురు రవళిక బంధుమిత్రుల ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి పెళ్లి పుస్తకం ఇచ్చి ఆహ్వానం పలకడం, ప్రత్యేకంగా రూపొందించిన శుభలేఖ అందర్నీ ఆకట్టుకుంటుంది. పెళ్లి పుస్తకాన్ని ఆసక్తిగా చూస్తూ పెళ్లిలో ఇన్ని జరుగుతాయా, అని చర్చించుకుంటున్నారు. శుభకార్యాల సందర్భంగా ఆహ్వాన పత్రికలు ముద్రించి బంధుమిత్రులకు పంచడం సహజమే... కానీ ఆ పత్రికలు శుభకార్యం కాకముందే పెట్టకుప్పల పాలవుతున్నాయి. మనం ఇచ్చే శుభలేఖ అలా కాకుండా ఉండేందుకు జీవితాంతం గుర్తుంచుకునేలా ఇంట్లో దాచిపెట్టుకునేలా వివాహ సంస్కృతి అందరికి తెలిసేలా ఉండాలని భావించి పెళ్లి యొక్క విశిష్టతను పెళ్ళిలో జరిగే కార్యక్రమాలన్నీ నేటి సమాజానికి తెలియజేసే విధంగా 36 పేజీలతో పెళ్లిపుస్తకం శుభలేఖ తయారు చేసి బంధుమిత్రులకు అందజేయడం జరిగిందని సుద్దాల శ్రీనివాస్ శ్రీదేవి దంపతులు, పెళ్లి కూతురు రవళిక తెలిపారు. పురాతన కాలంలో పెళ్లి ఐదు రోజులు జరిగేది... రాను రాను ఒకరోజు ప్రస్తుతం ఒక గంటలో పెళ్లి అయిపోతుంది... ఇలాంటి పరిస్థితుల్లో పురాతన పెళ్లి వైభవాన్ని చాటి చెప్పి ఆధునిక సమాజంలో సనాతన ధర్మాన్ని కాపాడేలా ఈ పెళ్లి పత్రికను రూపొందించామని శ్రీనివాస్ తెలిపారు.

## కరీంనగర్ సమీపంలో
# చింతకుంట వద్ద ఘోర ప్రమాదం

**- అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టిన బైక్..**
**- ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు**

**కరీంనగర్** కరీంనగర్ సమీపంలోని చింతకుంట వద్ద తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టి రోడ్డుపై పడడంతో బైక్ పై ఉన్న ఇద్దరు యువకుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు.

మరొకరు గాయపడ్డారు. మృతుడు గాయపడ్డ యువకుడు కరీంనగర్లోని న్యూ శ్రీనగర్ కాలనీకి చెందిన వారుగా గుర్తించారు. ప్రమాద దృశ్యాలు సిసి కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ప్రమాదం జరిగి రోడ్డుపై పడ్డ యువకుడు ఒకరు లేచి దారిలో పోయేవారిని ఆపే ప్రయత్నం చేసిన ఎవరు ఆగకుండా వెళ్ళిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ గా మారింది. ప్రమాదం పై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో సంగంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

మంత్రులు, ఎంపీ, ప్రజాప్రతినిధులకు మంగళకర వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భారీ గజమాలతో ఘనస్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు పూల జల్లుల మధ్య భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్న ప్రజాప్రతినిధులు నెల్లూరు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండల కేంద్రంలో పండుగ వాతావరణంలో 20 లక్షల 50 వేలతో వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని , ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ ఆనంద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు హాజరయ్యారు.

## వైభవంగా ఆండాళ్ అమ్మవారి
# మాలల ఊరేగింపు

**తిరుపతి :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం రాత్రి 7 గంటలకు జరుగనున్న శ్రీవారి గరుడ సేవలో అలంకరించేందుకు ఉదయం శ్రీ గోవిందరాజస్వామి ఆలయం నుండి ఆండాళ్ అమ్మవారి మాలలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. గోదా కల్యాణయాత్ర పేరిట నిర్వహించిన ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యాత్ర శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. ఆలయం నుండి ఎస్వీ గోసంరక్షణశాల,తాటితోపు, పెరుమాళ్లపల్లి మీదుగా అంబారీపై మాలల ఊరేగింపు శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా అంబారీపై మాలలు ఆలయానికి చేరుకున్నాయి. రాత్రి జరిగే శ్రీవారి గరుడ సేవలో ఈ మాలలను స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, స్థానిక ఆలయాల డెప్యూటీ ఈవోలు వరలక్ష్మి, శాంతి పాల్గొన్నారు.

## ఆదివారం నాడు గ్రూప్ 2 పరీక్షలు యాథాతథం

**విజయవాడ** ఆదివారం నాడు గ్రూప్ - 2 మెయిన్స్ పరీక్షలు యథాతథంగా జరుగుతాయి. ఉదయం 10 నుంచి 12.30 వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష వుంటుంది. అభ్యర్థులు 15 నిమిషాలు ముందే పరీక్షా కేంద్రానికి రావాలి.. గ్రూప్ - 2 మెయిన్స్ వాయిదా అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారం నమ్మవద్దు.. తప్పుడు ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు పేడతామని ఏపీపీఎస్సీ హెచ్చరించింది.

## సిబ్బంది సమస్యల పరిష్కారంకే
# "పోలీస్ దర్బార్"

**గోదావరిఖని :** రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్టి సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు శనివారం నాడు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు సీపీ హాజరై స్పెషల్ పార్టీ, క్యూఆర్టి సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన వినతిలను, సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....స్పెషల్ పార్టీ, క్యూ ఆర్ టి పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుంది క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులు నిర్వహించడంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని కాని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు,ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గోన్నారు.

## యూరియా కొరతతో రైతుల ఆందోళన

**కరీంనగర్** అరకొర స్టాక్ తో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద రైతులు క్యూ కడుతున్నారు. రైతులు. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో యూరియా కోసం చెప్పులు క్యూలో పెట్టారు. రైతుకు రెండు మూడు బ్యాగుల కంటే ఎక్కువ ఇవ్వని పరిస్థితి నెలకొంది. జిల్లాలో 42 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అధికారులు ఇండెంట్ పెట్టారు. జిల్లాకు వచ్చిన స్టాక్ 37 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. రైతులు సాగుచేసిన పంటలకు ప్రస్తుతం మరో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. సరిపడ యూరియా నిల్వలు లేకపోవడంతో ఎక్కువ రేటుకు ప్రైవేట్ ట్రేడర్స్ విక్రయిస్తున్నారు. సహకార సంఘాల్లో 270 రూపాయలకు లభిస్తున్న యూరియా, ప్రైవేట్ ట్రేడర్స్ 330 నుంచి 350 రూపాయలకు విక్రయిస్తున్నారు.

# ఓణీల బహుకరణ వేడుకకు హాజరైన డాక్టర్. గొట్టిపాటి లక్ష్మీ



**కురిచేడు (ప్రశ్న న్యూస్ )** ఆవులమంద చౌటపాలెం గ్రామం లో ఓణీల బహుకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్. గొట్టిపాటి లక్ష్మీ . వారితో పాటు సీనియర్ జర్నలిస్ట్ గొట్టిపాటి నాగేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామం లోని టిడిపి నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు , కిలారి కొండయ్య , కురిచేడు మండల టిడిపి సీనియర్ నాయకులు వలి , మండల ప్రధానకార్యదర్శి గుణ మరియు వివిద హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కెపిహెచ్ బీ కాలనీలో పర్యటించిన జోనల్ కమిషనర్



కూకట్పల్లి (ప్రశ్న న్యూస్)మలేషియా టౌన్షిప్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పారిశుద్ధ నిర్వహణ, వెలగని వీధిదీపాలు టౌన్షిప్ పక్కనే ఉన్న పార్కులో సీనియర్ సిటిజన్స్ కు ప్రవేశ రుసుం వసూలు చేయడంపై కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి జోనల్ కార్యాలయంలో చౌహాన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిందిగా వారు కోరారు. అంతకుముందే వీరు సమస్యలను బండి రమేష్ వద్ద పేర్కొనడంతో ఆయన కాలనీ వాసులతో కలిసి పార్కును టౌన్షిప్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు దీంతో చౌహాన్ శనివారం ఆయా ప్రాంతాలను, పార్కును పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రకటించారు. పారిశుద్ధ్య పనులను వెంటనే ప్రారంభించారు దీంతో కాలనీవాసులు హర్ష%శీ% వ్యక్తం చేశారు ఇన్చార్జి బండి రమేష్ కు జోనల్ కమిషనర్ చౌహాన్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బెస్ట్ స్కూల్ గా ఎంపీపీఎస్ ఉయ్యాల బడవ





**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ కాంప్లెక్స్ లెవెల్ లో బాలమేళ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ హెచ్ఎం ప్రతి పాఠశాలకు వెళ్లి ఆ పాఠశాల రికార్డ్స్ మరియు పాఠశాల పరిసరాలు అక్కడ పిల్లల సామర్థ్యాలను పరీక్షించగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఎంపీపీఎస్ ఉయ్యాల బాడవ పాఠశాల నుండి విద్యార్థులు రాష్ట్రాలు వాటి రాజధానులు వారు మాట్లాడే భాషతోపాటు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల పేర్లు, జిల్లాలోని అన్ని మండలాల పేర్లు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పేర్లు ఇలా దేశం నుండి మండలం వరకు వివిధ హోదాలో పనిచేస్తున్న వారి పేర్లతో పాటుగా, అత్యవసర సర్వీసులైన అన్ని టోల్ ఫ్రీ నెంబర్లు వాటి యొక్క ప్రాధాన్యతను అదేవిధంగా ప్రతి ఒక్కరూ వేమన పద్యాలు, తాత్పర్యం జిల్లాలో కలెక్టర్ ప్రవేశపెట్టిన 100 డేస్ ప్రోగ్రామ్స్ తదితర విషయాలపై రాత అంశాలను పరిశీలించి కాంప్లెక్స్ లోనే బెస్ట్ స్కూల్ గా ఉయ్యాల బడవ ప్రశంసా పత్రంతో పాటు మెమొంటో శాలువాతో ఇచ్చి ఇరువురు ఉపాధ్యాయులును పాయం ఆనందరావు (ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు) బానోత్ రాములు నాయక్ (టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) లను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ. నాగ రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి మరియు కాంప్లెక్స్ హెచ్ఎం పి.కృష్ణయ్య గారు, మైలారం కాంప్లెస్ హెచ్ఎం రాజమౌళి గారు, లక్ష్మీదేవి పల్లి హై స్కూల్ హెచ్ఎం కొండలరావు, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పిల్లలు కలిసి వారికి బెస్ట్ స్కూల్ అవార్డు ప్రధానం చేశారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం బాలమేళాలో ఈవిధ అంశాలలో పిల్లల సామర్థ్యాలను పరీక్షించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# భూగర్భ జలాల పెరుగుదలకై ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయండి

## కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల (ప్రశ్న న్యూస్)** భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261 ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్ కు ఎస్ ఈ పంచాయతీరాజ్ వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్. ఈ ని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో 190 మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. అందులో లక్ష్యాలను పూర్తి చేయడమైనదని గ్రామీణ నీటి సరఫరా అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు , అదేవిధంగా మంచినీటి సరఫరా లో ఇచ్చిన లక్ష్యాలను కూడా పూర్తి చేసామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ పనులు ఉంటే వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 73 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో 46 కనెక్షన్లకు సర్వీస్ వైర్ ఏర్పాటు చేయగా, మిగిలిన 27 కనెక్షన్లను ఈనెలాఖరికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రతన్ బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ మాధవి, ఏపీ సీపీడీసీఎల్ డి. ఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలి

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

## కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ సేవల్లో నాణ్యత, ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రభుత్వ సేవల్లో ప్రజాభిప్రాయంపై వివిధ శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సేవలన్నింటిలో బాపట్ల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. పారదర్శక పాలన అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఐ వి ఆర్ ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానంలో ఆర్ టి జి ఎస్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజల సంతృప్తి స్థాయి నమోదు ఆధారంగా జిల్లాకు, అలాగే ఆయా ప్రభుత్వ శాఖలకు గ్రేడ్ లు ప్రకటిస్తుందన్నారు. క్రమశిక్షణ, వినయంతో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాల్సి ఉందన్నారు. ఉద్యమ స్ఫూర్తితో గ్రేడ్ విధానానికి తగినట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు.పింఛన్ పంపిణీ, అన్న క్యాంటీన్ లు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, మహిళల సంరక్షణపై ప్రజాభిప్రాయ సేకరణ మొదలుకానందుని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పోలీసుల సేవలు, రెవిన్యూ, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్, వైద్య సేవలు, పురపాలక సేవలలో పన్నులు, ఇసుక విక్రయాలు, నిత్యవసర సరుకుల పంపిణీ, దీపం-2 పథకం అమలు తీరు తదితరమైన సేవలపై ప్రజాభిప్రాయ సేకరణకు ఐ వి ఆర్ ఎస్, వాట్సాప్, క్యూఆర్ కోడ్ విధానం అమలవుతుందన్నారు. ప్రభుత్వ సేవలు పొందగోరే వారు ఎవరైనా తమ మొబైల్ ఫోన్ నుంచి ఫిర్యాదులు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ సూచికలను పరిగణనలోకి తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వైద్య సేవల్లో బాపట్ల జిల్లా 13వ ర్యాంకులో ఉండగా అన్నా క్యాంటీన్ నిర్వహణలో 13వ ర్యాంక్, దీపం-2 లో మూడో ర్యాంక్, చెత్త సంపద కేంద్రాల నిర్వహణలో 15వ ర్యాంక్ లో ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున అధికారులు శ్రద్ధతో పనిచేయాలని మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెండిఅంబారి వాహనంపై రాజసంఘ భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీకాళహస్తీశ్వరుడు





**శ్రీకాళహస్తి ( ప్రశ్న న్యూస్)** దక్షిణ కైలాసంగా ప్రసిద్ధిగాంచిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి రెండవరోజు తిరునాళ్లు పురస్కరించుకొని. సోమ స్కంద మూర్తి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబికాదేవి వెండి అంబారి వాహనాలపై అధిరోహించి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల ముందు మూషిక వాహనంపై వినాయకస్వామి, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప చప్పరాలపై స్వామి, అమ్మవార్ల వెంట అనుసరించారు.ముందుగా శ్రీకాళహస్తి దేవస్థానంలోని ఆలయ అలంకారం మండపం నందు జ్ఞాన ప్రసూనంబా సమేత వాయులింగేశ్వరుని మరియు సుబ్రహ్మణ్య స్వామి విఘ్నేశ్వరుని, సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఆది దంపతులను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శ్రీకాళహస్తిలోని 4 మాడవీధులనందు భక్త జనసంద్రంగా మారింది. శివనామ స్మరణతో మార్మోగింది.


# ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయండి: కమిషనర్




**గుంటూరు (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో వార్డ్ సచివాలయాల వారీగా పక్కాగా అమలు చేయడానికి వార్డ్ అడ్మిన్ కార్యదర్శి నేతృత్వంలో కార్యదర్శులందరూ సమన్వయంతో కృషి చేయాలని, కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వార్డ్ సచివాలయ కార్యదర్శులు, నోడల్ అధికారులతో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, వివిధ సర్వేల పురోగతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల విజయవంతానికి సచివాలయ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సకాలంలో అందించడం, వివిధ సర్వేలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల పర్యవేక్షణ కోసం డివిజన్ల వారీగా నోడల్ నియమించిన నోడల్ అధికారులు పర్యవేక్షణ భాధ్యతలు పగడ్బందీగా నిర్వహించాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని స్పష్టం చేశారు. అనంతరం కార్యదర్శుల వారీగా మిస్సింగ్ సిటిజెన్స్, పిపిసిఎస్, హౌసింగ్ జియో ట్యాగ్, ఎన్పీసిఐ, నాన్ రెసిడెంట్ ఇన్ ఏపి, ఎంఎస్ఎంఈ సర్వేల పురోగతి పై వివరాలడిగి తెలుసుకొని, మాట్లాడుతూ సోమవారానికి సర్వేలన్నీ పూర్తి చేయాలని సర్వేలను క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమీషనర్లు డి.శ్రీనివారావు, పి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఉపా సెల్ పిఓ రామారావు, గుంటూరు తూర్పు, పశ్చిమ తహసిల్దార్లు, నోడల్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుడి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి





**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్ )** శనివారం ఆలయంలో స్వామివారి ధ్వజారోహణ ఘనంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో శివనామస్మరణతో మారుమోగాయి. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. యేటా మహాశివరాత్రిని పురస్కరించుకొని స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. శ్రీకాళహస్తీశ్వరుణి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం భక్తకన్నప్ప ధ్వజారోహణంతో వైభవంగా అంకురార్పణ జరిగింది. రెండవ రోజు స్వామివారి ధ్వజారోహణ ఘట్టం అత్యంత వైభవంగా నిర్వహింపబడింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాయులింగేశ్వరుని ధ్వజారోహణ ఘట్టం ఆద్యంతం ఆగమోక్తంగాజరిగింది. భక్తుల పాలిట భూకైలాసమైన ఇక్కడి దివ్య క్షేత్రంలోశనివారం ఈ విశేషోత్సవం కనులపండువగా జరిగింది. తొలి పూజ కన్నప్పదైతే, బ్రహ్మోత్సవ విజయవంత బాధ్యత నందీశ్వరునిది.అందుకేధ్వజారోహణ ఘట్టాన్ని పురస్కరించుకుని వృషభధ్వజ సంకేతం కల్గిన దవళవస్త్రాన్నిధ్వజస్తంభం మీదకు అధిరోహించి వేదోక్తంగా ధ్వజారోహణ ఘట్టాన్ని పూర్తి చేశారు. ఆలయఅనువంశీయ ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్ నేతృత్వంలో సంకల్పపూజలు ఘనంగా జరిగాయి.కలశ స్థాపనతో పాటు యాగపూజలు పూర్తి చేశారు.

అనంతరం స్వామి, అమ్మవార్ల ప్రధాన మూర్తులతోపాటు ఉత్సవమూర్తులకు కంకణధారణ మహోత్సవంజరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో సమస్తదేవతలను ఆహ్వానించారు. కొడితాడుతో పాటువృషభధ్వజం కల్గిన దవళ వస్త్రానికి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం దవళవస్త్రాన్ని భక్తుల జయజయధ్వానాల మధ్య ధ్వజస్తంభం మీదకు అధిరోహించారు కోడిముద్దలను నివేదికగా చేశాక ధూప దీపోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

# శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆన్న ప్రసాదం వితరణ



**గాజువాక( ప్రశ్న న్యూస్)** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భారీ అన్న ప్రసాదం కోరాడ రామకృష్ణ, సుజాత, జస్వంత్ సాయి, కాంక్ష వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ ముఖ్య అతిథులు చేతులు మీదుగా జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటేనని అన్నారు. వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది. ప్రతి శనివారం లాభాల దుర్గాప్రసాద్ బృందమచే స్వామి వారి భక్తి ఆలాపన నిర్వహించడం జరిగింది. రంగనాథచార్యులు, తాతాచార్యులు వారి నిర్వహణలో స్వామివారి అలంకరణ జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పెంటకోట రాజు, కె. జానకి, శరగడం సావిత్రమ్మ,నాగమణి, హిమజ, పద్మ, లక్ష్మమ్మ, చిట్టెమ్మ ,మంగమ్మ, వరలక్ష్మి, లత,గౌరీ,రామ,కుమారి , చాముండేశ్వరి,మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## పూనమ్ పాండేకి బలవంతంగా

# ముద్దు ఇవ్వబోయిన ఫ్యాన్..



బాలీవుడ్ నటి, మోడల్ పూనమ్ పాండే ఎప్పుడూ ఏదో ఒక కారణంతో వార్తల్లో నిలుస్తుందన్న విషయం తెలిసిందే. ఈ బాలీవుడ్ తార తన వివాదాస్పద మాటలతో పాటు పనులతో ఎప్పటికప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ బ్యూటీ మరోసారి వార్తల్లో నిలిచింది. ముంబై వీధుల్లో పూనం వెళుతుండగా.. ఒక అభిమాని తనతో సెల్ఫీ దిగుదాం అని వచ్చి ఏకంగా ముద్దు పెట్టుకోవడానికి ప్రయత్నిస్తాడు. దీంతో అప్రమత్తమైన పూనమ్ పాండే అతడిని గట్టిగా తోసేసి పక్కకు తప్పుకుంది. కాగా దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఫ్యాన్‌ని తిడుతూ పూనం పాండేకి మద్దతుగా నిలుస్తున్నారు. నటికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని కామెంట్లు పెడుతున్నారు.

# భైరవం శివతత్వం

బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నటిస్తున్న మాస్ ఎంటైర్టైనర్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. సమ్మర్‌లో సినిమా విడుదల కానుంది. దాంతో ఈ సినిమా ప్రమోషన్స్ వేగవంతం చేశారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పం దన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. శుక్రవారం ఈ సినిమాలోని 'భైరవం' థీమ్ సాంగ్‌ని విడుదల చేశారు. రానున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భం గా శుక్రవారం విడుదలైన ఈ ఆధ్యాత్మిక గీతం అత్యంత శక్తిమంతంగా ఉద్వేగపూరితంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చైతన్య ప్రసాద్ రాసిన ఈ గీతాన్ని శ్రీచరణ్ పాకాల స్వరపరచగా, శంకర్ మహదేవన్ ఆలపించారు. శంకర్‌మహదేవన్ గాత్రం ఈ పాటలో తెలియని గొప్ప శక్తిని నింపిందని, బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కూడా అద్భుతంగా అభినయించారని, శివతత్వంలోని గొప్పతనాన్ని ఈ గీతం ఆవిష్కరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఓ ఆలయం ముందు ఈ పాటను చిత్రీకరించారు. నారా రోహిత్, మంచు మనోజ్, అదితి శంకర్, దివ్య పిట్కల్లై కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: సత్యర్షి, తూమ్ వెంకట్, కెమెరా: హరి కె.వేందాంతం, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.



## నాగ సాధువుగా తమన్నా..

# 'ఓదెల 2' టీజర్ రిలీజ్



మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 . 2021లో విడుదలైన "ఓదెల రైల్వే స్టేషన్" సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.




## చాలా బాగున్నావు..

# ముఖ్యంగా నీ కళ్లు..

సాధారణంగా సినిమా పరిశ్రమలో ఒక హీరోయిన్‌ని మరో హీరోయిన్ పొగడటం అరుదు. కానీ అలియా భట్ మాత్రం ఇగో పక్కన పెట్టి, తన తోటి హీరోయిన్ రష్మిక మందన్నాను పొగడ్తలతో ముంచెత్తింది. విక్కీ కౌశల్, రష్మిక జంటగా నటించిన 'ఛావా' సినిమా ఇటీవలే విడుదలైన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా పాజిటివ్ టాక్‌తో భారీ వసూళ్లతో దూసుకుపోతున్న 'ఛావా'ను రీసెంట్‌గా అలియాభట్ చూసింది. వెంటనే ఇన్‌స్టా ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.' 'ఛావా' ఓ అద్భుతం. ముందుగా డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్‌కి అభినందనలు. చాలా గొప్పగా తీశారు. విక్కీకౌశల్ అద్భుతంగా నటించారు. నా అభిమాన నటుడు అక్షయ్ ఖన్నా ఔరంగజేబుగా మారిపోయారు. ఇక రష్మిక.. 'చాలా అందంగా ఉన్నావు.. ముఖ్యంగా నీ కళ్లు..' ' అంటూ ప్రశంసలు గుప్పించింది అలియా భట్. అలియా పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

## తుది దశలో

# కింగ్‌డమ్



అగ్ర హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్నది. మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను పెంచింది. 'ఇంత బీభత్సం ఎవరి కోసం..రణభూమిని చీల్చుకొని పుట్టే కొత్త రాజు కోసం..' అనే సంభాషణలతో టీజర్ గూజ్‌బంప్స్ తెప్పించింది. పీరియాడిక్ కథాంశంతో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. తుది షెడ్యూల్ వైజాగ్‌లో మొదలైంది. మార్చి మొదటివారం వరకు జరిగే షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుందని తెలుస్తున్నది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: జోమోన్ టి జాన్, గిరీష్ గంగాధరన్, ఆర్ట్: అవినాష్ కొల్లా, సంగీతం: అనిరుధ్ రవిచందర్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య, రచన-దర్శకత్వం: గౌతమ్ తిన్ననూరి.

# అతిథి పాత్రలో హరీశ్‌శంకర్

ప్రముఖ దర్శకుడు హరీశ్‌శంకర్ వెండితెరపై అతిథి పాత్రలో మెరవనున్నారు. 'ఓ భామ అయ్యో రామ' చిత్రంలో ఆయన కీలకమైన గెస్ట్‌రోల్‌ను పోషించారు. సుహాస్, మాళవిక మనోజ్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రామ్ గోధల దర్శకుడు. హరీశ్ నల్ల నిర్మాత. ఈ వేసవిలో సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. 'హరీశ్‌శంకర్ అతిథి పాత్ర అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ పాత్ర ఆయన చేస్తేనే బాగుంటుందని భావించాం. హరీశ్‌శంకర్‌కు సంబంధించిన సన్నివేశాలను ఇటీవలే పూర్తి చేశాం. ఆద్యంతం వినోదంతో ఆకట్టుకునే చిత్రమిది' అని మేకర్స్ తెలిపారు. అనితా హాసనందిని, అలీ, పృథ్వీరాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రథన్, రచన-దర్శకత్వం: రామ్ గోధల.



### కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన

# ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్)** కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు ఎండి సిరాజ్ హుస్సేన్, శక్తి స్వరూప్ సాత్విక్ లను శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్న సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అభినందించి, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ జాఫర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయండి





**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కొరకు ధర్పల్లి సొసైటీ భవనంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్లకు గ్రాడ్యుయేట్ల దగ్గరికి వెళ్లి మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం నుండి ఉద్యోగస్తులకు నెల ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో ఒకటో తారీకు దాటి 25 వరకు కూడా జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం ఉండే అందుకనే ఉద్యోగస్తులు గ్రాడ్యుయేట్ లు అందరూ ఆలోచించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డి కి మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా అనేక అభివృద్ధి పనులు చేపడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీల నుంచి నిధులు తీసుకొచ్చి కంపని లు స్థాపిస్తే అందులో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమములో దర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, దర్పల్లి సొసైటీ చైర్మన్ చేలిమెల చిన్నా రెడ్డి, హొన్నాజీపేట సొసైటీ చెర్మన్ జనార్దన్ రెడ్డి, నాయకులు, పుప్పాల షభాష్, చెలిమేల శ్రీనివాస్, చెలిమేల నర్సయ్య, సుభాష్ రెడ్డి, అబ్దుల్ హమీద్, రొండ్ల గంగారెడ్డి, జాన్ రెడ్డి, సురేందర్ గౌడ్, నల్ల సుదర్శన్, ఆయ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను సవరించాలి



**మంథని ( ప్రశ్న న్యూస్)** సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్మిక కర్షకులపై ప్రభావం అనే అంశంపై మంథని మునిసిపాలిటీ ఆవరణంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో కార్మిక కర్షకులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు కార్మికుల కలిసవేతనాల ఊసే లేదని రైతులకు కనీసం మద్దతు ధర చట్టం గురించి ప్రస్తావించలేదని వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలనే డిమాండ్ ను పక్కన పెట్టి కార్మిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని వ్యవసాయ కూలీల బతుకులను కూని చేసిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రా పెల్లి తిరుపతి సీఐటీయూ నాయకులు రాజు రైతు సంఘం నాయకులు ఆకుల శ్రీనివాస్ నాయకులు మంథని కిష్టయ్య మల్లేష్ చందు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సి అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణను గెలిపించండి

## -గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్




**మంథని ( ప్రశ్న న్యూస్)** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) అధ్యక్షుడు అమరగాని నరసయ్య గౌడ్ కోరారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా౹౹ ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ అసిస్టెంటు ప్రొఫెసర్ గా వివిధ స్థాయిలో భోదన చేసిన అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, నిరుద్యోగ యూవతీ యువకులకు ఉద్యోగరంగాలలో స్థిరపడటానికి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు వారిని విజ్ఞాన వంతులను చేయుటకు వివిధ మార్గాలలో కృషి చేశారన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యాభోధనతో పాటు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారని, స్వయంగా పరిశోధ నాత్మకమైనటువంటి పుస్తకాలను రచించి ప్రచురించినారని, పేద విద్యార్థినులను గుర్తించి వారికి విద్యాపరంగా ఆర్థిక సహాయం చేసారని. కరోన సమయంలో కరీంనగర్ మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లి, తండ్రులను కోల్పోయి . అనాథలైన ఇద్దరు బాలికలకు తన వంతుగా సహాయంగా సన్నిహిత మిత్రుల ద్వారా విరాళాలు సేకరించి రూ. 3 లక్షల పై చిలుకు ఆర్థిక సహాయం అందించినారని బడుగు బలహీన వర్గాల నుండి మేధావిగా ఎదిగినటువంటి బీసీ గౌడ ముద్దుబిడ్డ డా౹౹ ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ కు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్నాడని, డా౹౹ పులి ప్రస్నన్న హరిక్రిష్ణ ఆశయాలను సిద్ధాంతాలు, సేవగుణములను లన్నింటిని పరిగణలోనికి తీసుకుని చట్ట సభలలో మాట్లాడే విషయ పరిజ్ఞానం, భాషపై పట్టు కలిగి ధైర్యమున్న వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ విలేకరుల సమావేశంలో గోపా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పరకాల మురళి గౌడ్, కార్యదర్శులు దూలం అంజయ్య గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కుక్కీస దేవేంద్ర గౌడ్ లు పాల్గొన్నారు.

# లక్కారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

## పేదవారి కోసం 220 రూపాయలకే ఉచిత కంటి ఆపరేషన్ - క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి



**మంథని ( ప్రశ్న న్యూస్)** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి సహకారంతో తేది. 24-02-2025 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు లక్కారం గ్రామ పంచాయతీ భవనం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకువెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును. అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్ కి 15 నుండి 20వేల రూపాయలు ఖర్చు అవుతుంది కానీ పేదవారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. కావున ముత్తారం మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్ ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు మరియు రక్త పరీక్షల నిమిత్తము 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు అబ్బూ కేశవ రెడ్డి 9849885837, గంట వెంకటరమణ రెడ్డి 9849655990 లను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ,క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, ఉపాధ్యక్షులు కదార కళాధర్ రెడ్డి, శ్రీధర్ ,గ్రామ కార్యదర్శి దిలీప్ ,క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, తాళ్లపల్లి చంద్రమౌళి, మద శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

### పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం , జిల్లాలోని. హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని, ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను, గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.

అనంతరం 9 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కార్మికులకు జీతభత్యాలు అందేనా ?

### కార్మికుల జీతాలపై కన్నేసిన వారిపై ఆరా తీస్తున్న ఉన్నతాధికారులు

సుజాతనగర్ (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా సుజాతనగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమకు జీతభత్యాలు అందని ద్రాక్షగా మారాయాని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్యను బట్టి ఏఏపిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ద్వారా నిర్వహించి వారి ద్వారా నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చినట్టు కొంతమేర సమాచారం కాగా, అట్టి నిధులను తీసుకొని కూడా కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆ నిధులు తమ వద్దనే దాచిపెట్టి పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుస్తుంది. కాగా పాఠశాలకు ఎక్కువ మొత్తంలో నిధులు సమకూరినప్పటికి కార్మికులు పనిచేసిన నెలల జీతంలో రెండు నెలలు ఖర్చులకోసం వారి నుండి తీసుకోవాలని ఆలోచనలో ప్రధాన ఉపాధ్యాయులు ఉన్నట్లు కూడా తెలుస్తుంది. ఈ విధానంలో కొన్ని పాఠశాలలు పీఎం శ్రీ పథకం కింద నిధులు వస్తున్నాయనే అధిక ఆశతో కార్మికుల జీతాలను తీసుకోవాలని దురుద్దేశంతో ఉన్నట్టు సమాచారం. అసలే చాలీచాలని జీతంతో ఏదో ఆశ కొద్దీ ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు అలాంటివారి జీతాలను సమయానికి ఇవ్వకపోగా వారికి వచ్చే ఆదాయం కొంతమేర తగ్గించడం ఎంతవరకు సమంజసమని పారిశుద్ధ్య కార్మికులు మండలంలో ఆందోళన చెందుతున్న పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వారి నోటి దగ్గరకు రావాల్సిన సొమ్మును ఇప్పిస్తారని కోరుకుంటున్నట్టు సమాచారం...

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

### కంభంలో నిర్వహించిన మెగా ఉద్యోగ మేళా

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి



కంభం( ప్రశ్న న్యూస్ )ప్రభుత్వ జూనియర్ కళాశాల (స్కిల్ హబ్) లో శుక్రవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే ప్రభుత్వ సౌజన్యంతో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లను యువత పూర్తిగా ఉపయోగించుకోని నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉత్తమ ఉద్యోగ అవకాశాలను పొందగలరని తెలిపారు. రాబోయే రోజుల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు.

ఈ మెగా జాబ్ మేళాలో 229 మంది రిజిస్ట్రర్ చేసుకోగా 131 మంది యువత ఉద్యోగ అవకాశాలను పొందారని నిర్వాహకులు తెలిపారు.


ఈ కార్యక్రమంలో ఏ పి ఎస్ ఎస్ డిసి డి ఎస్ డి ఓ జే. రవితేజ, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, పార్లమెంట్ నాయకులు కేతం శ్రీను, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి మల్లిఖార్జున, తోట శ్రీను, మైనార్టీ నాయకులు సయ్యద్ అనీష్ అహమ్మద్, పట్టణ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి మాధవ్, బీజేపీ అధ్యక్షులు బాదం కిషోర్, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

### మానవత్వం చాటుకున్న

# డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

### కాలవ ప్రమాదంలో కొట్టుకుపోయిన యువకుని వెంటనే వెలికి తీయాలని సంబంధిత పోలీస్, ఫైర్ అధికారులకు, రిస్క్ టీంకు ఆదేశాలు.

శుభకార్యానికి వెళ్తూ జరిగిన ఈ విషాద ఘటనను చూసి చలించిన డాక్టర్ లక్ష్మీ.వెంటనే కారు దిగి బాధితులను అడిగి వివరాలు తెలుసుకొని వారిని ఓదాచారు. వెంటనే కాలవలో కొట్టుకుపోయిన యువకుని మృతదేహాన్ని వెలికి తీసేందుకు చర్యలు తీసుకోవాలని కోరడం మరోసారి దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఔదార్యం చూశాం అని అక్కడి ప్రజలు మాట్లాడుకున్నారు.



**దర్శి (ప్రశ్న న్యూస్)** నుండి కురిచేడు వెళ్తున్న డా . గొట్టిపాటి లక్ష్మీ కురిచేడు రోడ్ లోని సాగర్ కెనాల్ వద్ద దర్శి మండలం, వెంకటాచలం పల్లి పంచాయతీ పరిధి లోని నడింపల్లి గ్రామానికి చెందిన 17సం౹౹వరాల పుప్పాల వీరనారాయణ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయాడు అటుగా వెళ్తున్న దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ అక్కడ గుమికూడి ఉన్న ప్రజలను చూసి ఆగి విషయం తెలుసుకొని వెంటనే దర్శి డి.ఎస్.పి బి. లక్ష్మీనారాయణ , దర్శి ఎస్సై మురళి ని సంప్రదించి గజ ఈతగాళ్ళను పిలిపించాలని ఆదేశించి వీలైనంత త్వరగా ఈ కుర్రాడి ఆచూకీ తెలియజేయాలనీ ఆదేశించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలని మరోసారి దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఔదార్యం చూశాం అని అక్కడి ప్రజలు మాట్లాడుకున్నారు.

# అన్నాన్నీ వృధా చెయ్యకండి

## -ఆహారం దొరకక అలమటిస్తున్న ప్రాణులు ఎన్నో

- శుభ కార్యాలలో ఆహారం పడేస్తున్న వైనం
- శుభ, అశుభ కార్యాల్లో ఎక్కడ చూసినా ఇదే ధోరణి
- ఆహార వృథాను అరికట్టి అన్నార్తులని ఆదుకుందాం
- మీరు ఈ మధ్య ఎవరి పెళ్లికైనా వెళ్లారా

భోజనం రుచి ఎలా ఉంది వడ్డించుకున్నదంతా తిన్నారా ఏమైనా వది లేశారా

- ఒకవేళ వదిలేస్తే అలా పడేయడం సరికాదని మీకు అనిపించలేదా
- తినే తిండిని వృథా చేయడం తప్పని మనసుకి తోచడం లేదా








**హైదరాబాద్(ప్రశ్న న్యూస్ )** మీరే కాదండోయ్..! దాదాపుగా అందరూ ఇదే తప్పు చేస్తున్నారు. పిడికెడు మెతుకుల కోసం అంగలార్చే అభాగ్యులు ఓ వైపు 'అన్నమో రామచంద్రా' అంటుంటే ఆ మెతుకుల్ని యధేశ్చగా పారబోస్తున్న నిర్లక్ష్యపు మనుషులు ఇంకో వైపు కనిపిస్తున్నారు. ఆరుగాలం శ్రమిస్తూ అన్నదాత పండించే తిండి గింజల్ని కుప్ప తొట్టెల్లోకి చేర్చడం ఎంతటి దయనీయం చెప్పండి. పొట్టకు పట్టేంత కాకుండా అమితంగా ఆహారాన్ని వడ్డించుకుని చివరికి దాన్ని తినలేక పారేస్తున్న వారు. కోకొల్లలు. ఎక్కడ చూసినా ఇదే పరిస్తితి. దీని ఫలితంగా విపరీతమైన ఆహార వృథా జరుగుతోంది. దీన్ని అరికడితే కొన్ని కోట్ల మంది అన్నార్తులకు ఆహారాన్ని అందించొచ్చు.

### వృథాకు ఇదీ కారణం...

మారుతున్న జీవనశైలి, ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడటం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. డబ్బు ఉంది కదా అని అనేక మంది వివాహాలు, ఇతర వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా విందుల కోసమే భారీగా ఖర్చు చేస్తుంటారు. తమ హోదాను చాటుకునేందుకు పదుల కొద్దీ పదార్థాలను ఉంచుతున్నారు. వేడుకలకు అతిథుల్ని ఎక్కువగా ఆహ్వానిస్తుండగా వారు తింటున్నది కొంతైతే వడ్డించుకున్న దాంట్లో పడేస్తున్నదే ఎక్కువగా ఉంటోంది. అతిథుల సంఖ్య సరిగ్గా అంచనా వేయలేకపోవడం మరో కారణం. ఆతిథ్య రంగం విస్తరించడమూ మరో కారణంగా కనిపిస్తోంది.

### విదేశాల్లో ఇలా...

జర్మనీలోని హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహారాన్ని వదిలేస్తే ఒకటి నుంచి రెండు యూరోలు జరిమానా విధిస్తున్నారు. 'తిను లేదా చెల్లించు' పథకాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారు. అలాగే సిట్జర్లాండ్లో ప్లేట్లో ఆహారం వదిలేస్తే జరిమానా విధించే పద్ధతిని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఫ్రాన్స్ ఇటీవల ఓ చట్టాన్ని తెచ్చింది. ఆహారం చెడిపోవడానికి ముందే ఆహారం చెడిపోయే పరిస్థితికి వస్తే వినియోగించాలి. ముందుగానే ధార్మిక సంస్థలకు వితరణ ఇవ్వాలి.

### వృథా కాకుండా ఇలా అరికట్టొచ్చు..

ఇంట్లో భోజనం చేసినా, హోటల్కు వెళ్లినా, వివాహాది శుభకార్యాల్లో అయినా ముందు తినగలిగినంతే వడ్డించుకోవాలి. తొలుత వడ్డించుకున్నది పూర్తిగా తిన్న తర్వాత మనం ఎంత మేర తినగలమో ఓ అంచనాకు రాగలం. అప్పుడు మళ్లీ సరిపడ వడ్డించుకోవాలి. వేడుకలు నిర్వహించేటప్పుడు నిర్వాహకులు అతిథుల సంఖ్య విషయంలో పక్కాగా అంచనా వేసుకోవాలి. ఆ మేరకే సిద్ధం చేసుకోవాలి. అవసరమైతే మళ్లీ వండేందుకు ప్రణాళిక వేసుకోవాలి. ముఖ్యంగా తినగలిగే స్థాయిలోనే వంటకాల సంఖ్యను కుదించుకోవాలి. అప్పటికీ మిగిలిపోతే అలా మిగిలిన ఆహారాన్ని అన్నార్తులకు అందించే స్వచ్ఛంద సంస్థలకు అందజేయాలి.

ప్రజా ప్రశ్న తరుపున అందరిని కోరుతున్నది ఏమనగా మిగిలిన అన్నము అనాధ పిల్లలకి కడుపు నింపండి.

### పెళ్లిళ్లలో 70 శాతం వృథా చేస్తున్నారు

ఆహారం ఎక్కువగా వృథా అయ్యేది వివాహాల్లోనే అనడంలో సందేహం లేదు. ఎక్కడ చూసినా సగటున 70 శాతం ఆహారాన్ని పారబోస్తున్నట్లు క్యాటరింగ్ నిర్వాహకుల అంచనా. కొన్ని సందర్భాల్లో ఒకే రోజు ఎక్కువ పెళ్లిళ్లు జరుగుతుండటంతో అతిథుల సంఖ్య తగ్గడం, వచ్చిన వారు కూడా తినకుండా వెళ్లిపోవడం వల్ల ఆహారం మిగిలిపోతుంది. మాంసాహారంతో పాటు శాఖాహారం కూడా వడ్డించే చోట అధికంగా వృథా అవుతుంది. కాగా వినియోగించని ఆహారాన్ని ఇతరులకు ఇచ్చే సంస్కృతి 25 శాతంలోపే ఉంటోంది. మిగిలిన వారు ఆ ఆహారాన్ని నేలపాలు చేస్తున్నారు. సాధారణంగా వృథా అనేది ఆయా కార్యక్రమాలు ముగిసినా తర్వాత వెలుగుచూస్తుంది. అప్పటికప్పుడు దీన్ని తరలించేందుకు సరైన వ్యవస్థ.. నిల్వ ఉంచే పరిస్థితి లేకపోవడంతో చెత్తకుప్పలకు తరలిస్తున్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా

# 3,000 ప్రత్యేక బస్సులు

## -టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం

- వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు
- శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 ప్రత్యేక బస్సులు
- ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను సవరించిన ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ ):** ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఈ నెల 24 నుండి నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు మూడు వేల ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, వేములవాడకు 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.హైదరాబాద్లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, కుర్చీలు, తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించింది.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం శివరాత్రికి నడిచే ప్రత్యేక బస్సుల్లో ధరలను 50 శాతం మేర సవరించింది. రెగ్యులర్ సర్వీసుల టిక్కెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. 24 నుండి 28వ తేదీ వరకు నడిచే ప్రత్యేక బస్సుల్లో సవరించిన ఛార్జీలు అమలవుతాయి.

## రేవంత్ రెడ్డికి నరేంద్ర మోదీ ఫోన్..

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై ఆరా

- ప్రమాదం వివరాలను ప్రధానికి వివరించిన ముఖ్యమంత్రి
- టన్నెల్లో చిక్కుకున్న వారిని కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- అన్ని విధాలుగా అండగా ఉంటామని నరేంద్ర మోదీ హామీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. నాగర్కర్నూలు జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ పనులు జరుగుతుండగా టన్నెల్లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు గాయపడ్డారు. మరికొందరు అందులోనే చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రికి ఫోన్ చేసి వివరాలు అడిగారు. ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనపై ప్రధాన మంత్రి ఆరా తీశారు. ఈ ప్రమాదం గురించిన పూర్తి వివరాలను రేవంత్ రెడ్డి వివరించారు. టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రధాని దృష్టికి తీసుకు వెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు దగ్గర ఉండి పరిస్థితులను సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ప్రమాదం నేపథ్యంలో అన్ని విధాలా సహకరిస్తామని ప్రధాన మంత్రి హామీ ఇచ్చారు. మరోవైపు, మూడు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ప్రమాద ఘటనాస్థలికి చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం చేరుకుంది. టన్నెల్లో చిక్కుకున్న వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కూలీలు ఉన్నారు.

# హాజరుతో రాజీ కానీ బోయిన్ పల్లి కమిటీ.?

- అసలు ఏఎంసీ కమిటిల విధి విధానాలు ఏమిటి.?
- మెట్రో పాలిటిన్ సిటిస్లో ఇన్సు భూమి లేకపాయ్,పాలకులు, పాలకమండలికి పెద్ద పీఠం వేస్తున్నారు
- ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్న రైతులు, ట్రేడర్స్
- తగ్గేదెలా అంటూ ప్రభుత్వాలు సడి సప్పుడు కాకుండా నామినేటెడ్ పదువులు అప్పజేప్పుతున్నారు
- బర్రెలు, గోర్రెలు లేవ్.? అడ్రస్ ప్రూప్లు తారుమారు.? అడ్డదారిలో కమిటిలో చోటు
- యార్డులో పెత్తనం కోసం సాయశక్తుల కసరత్తు
- రైతు పట్ల అవగాహన శూన్యం..? అందని ద్రాక్ష కోసం అందరితో గోడవలు.?
- ఛైర్మన్ కార్యాలయం ముందు పోట పోటి బోర్డులతో స్వాగతం,అర్ధం కాక అయోమయంలో అమాయకులు
- కూరగాయల మార్కెట్లో అంబులెన్స్, అగ్ని మాపక వాహనాలకు దారేది అంటున్న కమిటీ మేధావులు.?



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** ఏళ్ల తరబడి పార్టీ జెండా మోసి, అధికారంలో రావడానికి అహర్నిశలు కష్టపడే (కార్యకర్తలకు ) ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నాయకులకు పార్టీ తరపున నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తుంది.కానీ (జింపింగ్ జిలానీలు) పార్టీలు మారుతున్న మాయగాండ్లకు అవకాశవాదులకు అందలమెక్కిస్తున్న అస్మదీయుల వల్ల పార్టీ పూర్తి స్థాయిలో నష్టపోతుంది. అయిన కూడా ముందు వెనుక ఆలోచించకుండా అనుభవం లేని వారికి పదవులు కట్టబెడుతున్నారు.ముఖ్యంగా జంటనగరాల్లో ఉన్న మార్కెటింగ్ శాఖకు చెందిన మార్కెట్ యార్డుల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో వ్యవసాయ చట్టంలో మార్కెట్ యార్డులు గ్రామాలకు,నగర శివారు ప్రాంతాల్లో ఉండాలి! ప్రస్తుతం నగరాలు పట్టణాలు మహా నగరాలు,మెట్రో పాలిటిన్ సిటిలుగా అభివృద్ధి చెందుతున్న విషయం విదితమే.కానీ ఇలాంటి కార్పొరేట్ నగరాల్లో మార్కెట్ యార్డులు ఇబ్బందులకు చిరునామాగా నిలిచాయి.కానీ ప్రభుత్వాలు ఈ మధ్య కాలంలో "కొత్త పేట ఫ్రూట్ మార్కెట్"ని నరగ శివారుకు తరలించారు.ఇదే తరహాలో మరిన్ని మార్కెట్లు తరలించే ఆలోచనలో మార్కెటింగ్ శాఖ ఉన్నట్లు సమాచారం.ఇక అసలు విషయానికి వస్తే.. బోయిన్ పల్లి ఏఎంసీ: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు ఆసియాలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్. దేశంలో ఉన్న పదిహేడు రాష్ట్రాల నుంచి వివిధ రకాల కూరగాయలు బోయిన్ పల్లి మార్కెట్ యార్డుకి దిగుమతి అవుతున్నాయి.సగటున ఇరవై నాలుగు వేల టన్నుల వివిధ రకాల కూరగాయలు మార్కెట్ కి తరలివస్తాయి. అలాగే ప్రతి రోజూ యార్డుకు ఖరీదు దారులతో మొదలు పెడితే రకరకాల వ్యక్తులు మార్కెట్ కి సగటున "20" 25" వేల మంది వస్తుంటారు. ఇలాంటి మార్కెట్ యార్డుకు కొత్తగా వచ్చిన కమిటీ దూకుడు



ప్రదర్శిస్తున్నారు. యార్డు గ్రౌండ్ లో గత పదిహేను రోజుల క్రితం సెక్రటరీ నేతృత్వంలో కమిటీ పర్యటిస్తూ లేక్కకు మించి కాంటలు కనిపించేసరికి నిలదీసిన వైస్ చైర్మన్, అదిగాక కమిటీ మార్కెట్లో టొమాటో రైతుని రోడ్డు మధ్యలో వ్యాపారమేంటి అని ప్రశ్నించిన కమిటీ మేధావులు. అమ్ముకోవడానికి వచ్చిన వాళ్ళు ఎక్కడమ్మీతే ఏముంది సరుకు విక్రయించారలేదా అనేది ముఖ్యం.కనీస అవగాహన లేని వాళ్ల పనితీరు చూసి ఆశ్చర్యపోతున్న ఖరీదు దారులు,ట్రేడర్స్.మరో విషయం ఏమిటంటే సంబంధింత అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నారు. మార్కెట్ చరిత్రలో వింత: తెలంగాణ రాష్ట్రంలో మార్కెటింగ్ శాఖలో "192" మార్కెట్ యార్డులున్నాయి. వాటిలో అతి పెద్ద కూరగాయల మార్కెట్ యార్డు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్. మూడు వారాల క్రితం పురుడు పోసుకున్న నూతన కమిటీ. కొత్త కొత్త ఆలోచనలతో అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ప్రతి మార్కెట్ కి కమిటీ ఉంటుంది.దానికి ఛైర్మన్ తో పాటు వైస్ చైర్మన్, సభ్యులు,కో-అప్షన్ సభ్యులుతో కూడిన పూర్తి స్థాయి కమిటీ సిద్ధం అవుతోంది.పాలకమండలి సమావేశంలో ముఖ్య పాత్ర పోషించే వారు ఛైర్మన్.మిగిత వారు నిమిత్తులు మాత్రమే. మార్కెట్ గ్రౌండ్లో పర్యటించేటప్పుడు "ఉన్నత శ్రేణి గ్రేడ్ వన్ అధికారి, గ్రేడ్ టూ, ఛైర్మన్,సిబ్బంది ఉండాలి. అంతే తప్ప వైస్ చైర్మన్, సభ్యులు తిరుగాల్సిన అవసరం లేదు.ఇది చట్టం, మార్కెట్ సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పాలకమండలి పూర్తి స్థాయిలో పాల్గొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారి అభిప్రాయం వ్యక్తం చేయాలి. ఛైర్మన్ కాదని ఒంటెద్దు పొకడతో దూకుడు ప్రదర్శిస్తే పరిషాన్లు తప్పవు. కమిటీ విధి విధానాలు: తెలంగాణ మార్కెటింగ్ శాఖ ఏఎంసీలల్లో కమిటీల వివరాలు: ఛైర్మన్ నెలసరి గౌరవ వేతనం అక్షరాల "25"వేల రూపాయలు. అలవెన్స్ "33"వేల రూపాయలు.వైస్ ఛైర్మన్ తో పాటు సభ్యులకు గౌరవ వేతనం ఉండదు. మార్కెట్లో టెండర్లు, ఉద్యోగ గౌరవ వేతనాలు, కాంట్రాక్టులు బిల్లులు, అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినప్పుడు మాత్రమే కమిటీ పూర్తి స్థాయిలో హాజరు కావాలి.అప్పుడు వారికి గౌరవంగా వెయ్యి రూపాయలు అందజేస్తారు.గంపెడు ఆశలతో పదువులు పొంది,పరిషాన్లో ఉంటున్నారు కొందరు.అదిగాక ప్రతి రోజూ మార్కెట్ కి వచ్చి.సభ్యులు క్రమం తప్పకుండా హాజరై పలు సమస్యలకు



కేంద్ర బిందువు అవుతున్నారు.మార్కెట్ నియమ నిబంధనలు సెక్రటరీ కమిటీకి ఎందుకు వివరించలేక పోతున్నారు.చట్టం పై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నిరెత్తన్నట్లు వ్యవహరించడం వల్ల అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని మార్కెట్ వర్గాలు అభిప్రాయ పడుతున్నారు.రూంలో చర్చించాల్సిన అంశాలు రోడ్డు కెక్కుతున్నాయాంటే విషయాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు నిద్ర లేచి వాస్తవాలు తెలుసుకోని సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి,అప్పుడే మార్కెట్ పరువూ కాపాడిన వారౌతారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588